నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 22, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు





## రైతులందరికీ పంట రుణాలు అందించాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...

# అన్నదాతకు సాగునీటి గోస

## అడుగంటిన భూగర్భ నీటిమట్టం



- ఎండుతున్న వరి పైర్లు
- వ్యవసాయ బావుల్లో పూడిక తొలగింపు

**ప్రభాతవార్త సూర్యాపేట :** వర్షాలు ముఖం చాటేయడంతో అన్నదాత పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రెండు దశాబ్దాలుగా వానాకాలం వరిసాగులో ఇంత విపత్కర పరిస్థితులను చూడలేదంటున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన వరిపంట చేతికొస్తుందా అని రైతులు దిగాలు చెందుతున్నారు. ఒకవైపు తీవ్ర ఉబ్బ, మరో వైపు ఉష్ణోగ్రతలు పెరగడం వర్షాలు కురవకపోవడంతో భూగర్భ నీటి మట్టం అడుగంటడం తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. ఏమి పాలుపోని పరిస్థితి వరిపైర్లను కాపాడుకునేందుకు ఎన్ని రకాల ప్రయత్నాలు చేయాలో రైతులు చేస్తున్నారు. పరిస్థితులు అనూకూలించకపోవడంతో రెండు చేతులెత్తాయాల్సిన పరిస్థితి నెలకొంది. జులై మాసంలో కురిసినభారీ వర్షాలకు రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేశారు.



## పీసీసీ స్క్రీనింగ్ కమిటీలో ఎంపీ కోమటిరెడ్డికి చోటు

### హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు, కార్యకర్తలు

**భువనగిరి, ప్రభాతవార్త :** కరుడుగట్టిన కాంగ్రెస్ వాది భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. మొదట్లో కమిటలో చోటు దక్కకపోవడంతో అలిగిన కోమటి రెడ్డి హైద్రాబాద్‌లో జరిగిన స్క్రీనింగ్ కమిటీకి సమావేశాలకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ నాయకులు రాష్ట్ర వివరాల ఇంచార్జ్ కోమటిరెడ్డి ఇంటికి వెళ్ళి బుజ్జగించారు. ఈ తతంగం జరిగిన అనంతరం కోమటిరెడ్డిని స్క్రీనింగ్ కమిటీలోన సభ్యుడిగా చేర్చుతూ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నిర్ణయం తీసుకున్నారు.



2లో

# ఓటు బ్యాంకు డల్

## అభ్యర్థులు ఫుల్ ..

### ఎన్నికల నాటికి కమలం పుంజుకునేనా ..?


**గుండాల, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తెలంగాణ రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటామన్న ధీమాతో బీజేపీ అధిష్టానం పావులు కదుపుతోంది. అతిత్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసే ఆశావాహులు ఎక్కువయ్యారు. కాగా గడిఇన ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చూస్తే ఆ పార్టీకి ఓటు బ్యాంకు అత్యంత మాత్రమే ఉంది. అయితే అప్పటి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ సారధ్యంలో వాతావరణం కనిపించినప్పటికి తాజా పరిణామాల నేపథ్యంలో బీజేపీ క్యాడర్ మళ్ళీ కొంత నిరోత్సాహానికి గురై వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కాగా ఆలేరు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు బీజేపీకి బలంగా ఉన్న వాతావరణం కనిపించినప్పటికి ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలు డైలమాలో పడేసిన వాతావరణం కనిపిస్తుంది.



వివరాలు 2లో..

# మహిళ బిల్లుతో కొత్త చిక్కు

## రిజర్వేషన్లపై మొదలైన చర్చ



**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో మహిళ బిల్లును కేంద్రం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో తెలంగాణలో కొత్త చిక్కొచ్చి పడింది. అధికార బిఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది. మహిళ రిజర్వేషన్ బిల్లు నెగ్గితే 40 స్థానాల్లో మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. దశాబ్దాలుగా ఊరిస్తున్న 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లు ఎట్టకేలకు లోక్‌సభలో పాస్ కావడంతో హర్షం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే తెలంగాణ ఎన్నికల ముంగిట్లో ఉంది. మరో అడుగు ముందుకేసి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఇప్పటికే 119 స్థానాలకు గాను 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్, బిజెపిలు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వడబోత పనిలో ఉంది.

2లో

# అన్నదాతకు సాగునీటి గోస

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ బావులు బోర్ల కింద, సాగర్ ఎడమ కాల్వ కింద వరి నాట్లు వేశారు.ఆ తరువాత వర్షాలు కురవకపోవడంతో వరిపైర్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. ప్రస్తుతం వరిపైర్లు చిరుపొట్ట దశలో ఉన్నాయి. పైర్లు పెరిగి ఆశించిన పంట దిగుబడి రావాలంటే నీరు అవసరం. రెండు మాసాలుగా వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో భూగర్భ నీటి మట్టం అడుగంటింది. చెర్వులు, బావుల్లో, బోర్లల్లో నీటి మట్టం తగ్గింది. తప్పని పరిస్థితుల్లో అదనంగా ఖర్చుపెట్టి రైతులు వ్యవసాయ బావుల్లో పూడికను తొలగించే పనులు చేపట్టారు. ఇప్పటికే పెట్టుబడి పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పూడిక తొలగింపు అదనపు భారంగా పరిణమించింది. సాగర్ ఎడమ కాల్వ నీరు విడుదల చేయకపోవడంతో రైతులు వ్యవసాయ భూముల్లో బోర్ల నిర్మాణం చేపట్టారు. ఒక్కొక్క బోరు నిర్మాణానికి రూ.70 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. మోటారు పైపులైన్లు కలుపుకొని రూ.లక్ష వరకు ఖర్చు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఆర్థిక భారం పెరుగుతుందే తప్ప పరిస్థితులు మాత్రం అనుకూలించడం లేదని రైతులు వాపోతున్నారు. సాగర్ ఎడమ కాల్వ కింద సూర్యాపేట, నల్లగొండ జిల్లాల పరిధిలో సుమారు నాలుగు లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా నిర్ణయించారు. వానాకాలంలో లక్షా యాభై వేల ఎకరాలు మాత్రమే రైతులు వరిసాగు చేసినట్లు అధికారులు అంటున్నారు. మిగిలిన భూములు బీళ్లుగా ఉన్నాయి. నీటి వనరులు లేకపోవడంతో కొందరు రైతులు వానాకాలం వరిసాగుకు ఫుల్‌స్టాప్ పెట్టారు. ప్రస్తుతం విద్యుత్ కనెక్షన్లు పెరిగాయి. రైతులు విద్యుత్ మోటార్లను బోర్లు బావులకు ఏర్పాటు చేస్తుండడంతో ఒకవైపు విద్యుత్ వినియోగం, మరోవైపు విద్యుత్‌కనెక్షన్ల సంఖ్య పెరిగింది. సాగు చేసిన వరిని కాపాడుకునేందుకు మరికొంత మంది రైతులు విద్యుత్ కనెక్షన్లకై దరఖాస్తులు కూడా చేసుకుంటున్నారు. సాగర్ ఎడమకాల్వ నీరు వారబందీ పద్ధతిలో విడుదల చేయాలని రైతులు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. ప్రస్తుతంసాగర్ ప్రాజెక్టులో 520 అడుగులు నీరు మాత్రమే ఉండడంతో అధికారులు నీరు విడుదల చేయని పరిస్థితి. దీంతో రైతులు



ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోక తప్పడం లేదు. పాతబావులను సైతం మరమ్మతులు చేస్తున్నారు. పాత బావుల్లో పూడికలను తొలగించి విద్యుత్‌మోటార్లను ఏర్పాటు చేసుకొని పొలాలకు నీటి సరఫరా చేస్తున్నారు. చిరుపొట్ట దశలో ఉన్న వరి పైర్లను రక్షించుకునేందుకు ఆశించిన పంట దిగుబడి పొందేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం జిల్లా పాలేరు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరదనీరు పాలేరు రిజర్వాయర్లలోకి చేరుతుంది. రిజర్వాయర్‌కు అనుబంధంగా ఉన్న ఎడమ కాల్వకు నీరు రివర్స్‌లో వస్తుంది. నాయకన్‌గూడెం వద్ద ఎడమ కాల్వ గేట్లు నుండి లీకేజి అవుతున్న నీరు రివర్స్‌లో సూర్యాపేట జిల్లా మునగాల హెడ్ రెగ్యులరేటర్ వరకు రివర్స్‌లో ప్రవహిస్తుంది. ఈ క్రమంలో రివర్స్‌లో వస్తున్న నీరు ఎడమ కాల్వలో పారుతుండడంతో పలు మండలాల రైతులు ఎడమ కాల్వకు మోటార్లు అమర్చి పొలాలకు నీరు పారిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వారబందీ పద్దతిలో సాగర్ ఎడమ కాల్వ నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వాలు సాగర్ ప్రాజెక్టులో 480 అడుగుల నీరు ఉన్నప్పుడు కూడా రైతుల ఇబ్బందుల దృష్ట్యా సాగర్ నీటిని విడుదల చేశారని రైతులు పేర్కొంటున్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొంటున్నందున మంత్రులు చొరవ చూపి రైతుల ఇబ్బందులు తీర్చేందుకు గాను వెంటనే సాగర్ ఎడమ కాల్వ నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో వానాకాలం వరి పంట దిగుబడిపై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ బిల్లుతో కొత్త చిక్కు

మొదటి పేజీ తరువాయి

ఈ దశలోనే జమిలి ఎన్నికలకు కేంద్రం సిద్ధమవుతుందంటూ వార్తలు గుప్పుమనడంతో ఎన్నికలు రెండు, మూడు నెలల కాలానికి వాయిదా పడతాయనే అనుమానాలున్నాయి. తాజాగా లోక్‌సభలో మహిళ రిజర్వేషన్ బిల్లు పాస్ కావడంతో కొత్త చర్చకు తెరలేచింది. తెలంగాణ ఎన్నికలలో అమలు చేస్తారా...? రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్లు అమలవుతాయా.? లేదా 2028 ఎన్నికలదాకా ఎదురు చూస్తారా..? ఒకవేళ రిజర్వేషన్లు అమలు చేసే పక్షంలో ఆ ప్రక్రియ అంతా పూర్తికావడానికి సమయం పడుతుంది కాబట్టి.. ఎన్నికలు ఆలస్యమవుతాయా..అన్న ప్రశ్నల చుట్టూ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. తెలంగాణ శాసనసభలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. గవర్నర్ నామినేటెడ్ కోటాలో మరో ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యే ఉంటారు. 33 శాతం రిజర్వేషన్ ప్రకారం తెలంగాణలో 39 అసెంబ్లీ నియోజకవర్గాలను మహిళలకు కేటాయించాల్సి ఉంటుందని లెక్కలు గడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం సీట్లు ప్రాతిపదికగా సంఖ్య ఖరారు అయ్యాక, సబ్ రిజర్వేషన్ మేరకు ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఇదే 33 శాతంలో కేటాయింపులు చేయాల్సి ఉంటుందని ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న ఒక అధికారి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర కోటా 39 సీట్లకు గాను మహిళ ఓటర్ల సంఖ్య అత్యధికంగా ఉన్న స్థానాలు ఈ కోటాలో ఎంపిక చేస్తారని సమాచారం. అయితే ఆయా జిల్లాల్లో ఉన్న నియోజకవర్గాల సంఖ్య, అక్కడ మహిళ ఓటర్ల సంఖ్యను బట్టి ఒక్కో జిల్లాలో కనీసం ఒక స్థానం నుంచి మూడు స్థానాల వరకు కేటాయించే అవకాశాలు ఉంటాయని విశ్లేషిస్తున్నారు.

## నల్లగొండలో ఎన్ని...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా, ఇందులో దేవరకొండ ఎస్టీలకు, నకిరెకల్, తుంగతుర్తి ఎస్సీలకు రిజర్వ్‌డ్ స్థానాలుగా ఉన్నాయి. మహిళ ఓట్లు, మహిళ జనాభా కనీసం నాలుగైదు నియోజకవర్గాలలోపురుషుల కన్నా ఎక్కువగా ఉంది. దేవరకొండ, మునుగోడు, నకిరెకల్, నల్లగొండ, తుంగతుర్తి నియోజకవర్గాలలో మహిళ ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ప్రాథమిక సమాచారం ఆధారంగా తెలుస్తోంది. ఇప్పటికిపుడు ఎన్నికలలో మహిళ రిజర్వేషన్‌ను అమలు కావాలంటే జరగాల్సిన తతంగానికి సమయం పడుతుందని, ఖచ్చితంగా అమలు చేయాల్సిందే అనుకుంటే ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అలిగిన నమ్మకానికి దక్కిన గౌరవం

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు భువనగిరి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడిగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా, పీసీసీ స్టార్ క్యాంపెనర్‌గా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ వెంటనే ఉంటూ కార్యకర్తలకు అండగా నిలబడి పార్టీని కాపాడుకుంటూ పార్టీ నాయకత్వానికి నమ్మకమైన నాయకుడిగా మెలిగారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో తనకంటూ ముద్ర వేసుకున్న నాయకుడు కోమటిరెడ్డి. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హాయం నుండి తెలంగాణ ఉద్యమం వరకు పార్టీని బలోపేతం చేసి ప్రతి పోరాటంలో వెంకటరెడ్డి ప్రలజ పక్షాన నిలబడే జననేతగా నిలిచారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కార్యకర్తల గుండెల్లో తమ నాయకుడిగా ముద్ర వేసుకున్న నాయకుడు కోమటిరెడ్డి, లీడర్‌లను నిబద్ధతతో భాగస్వామ్యం చేయడంతో ఆయనకు ఆయనే సాటి ఆయన మీద గిట్టనివారు ఎన్ని విమర్శలు చేసినా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి తమ లక్ష్యంగా పనిచేసుకుంటూ వెళ్ళిపోతూ సోనియాగాంధీ రాహుల్‌గాంధీలకు నమ్మకమైన నాయకుడిగా పేరు సంపాదించాడు. స్క్రీనింగ్ కమిటీలు ప్రస్తుతం కమిటీ చైర్మన్‌గా ఎంపీ మురళీధర్‌ను సభ్యులుగా గుజరాత్ ఎమ్మెల్యేగా జిగ్నేష్ మేరా అని బాబా సిద్ధిక్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఉఆన్నరు. ఈ నేపథ్యంలో బెడ్జీలు ఎంపిక కోసం స్క్రీనింగ్ జరగనున్నది. అందరి అభిప్రాయాలు నిర్ణయాలతోనే అభ్యర్థులను ఫైనల్ చేయనున్నారు. తెలంగాణలో 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు 1016 మంది కాంగ్రెస్ నేతలు ధరఖాస్తు చేసుకోగా అందులో 300 మంది అభ్యర్థులతో జాబితా తయారు చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. వీటిలో 119 మందిని అసలైన అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అందులో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజుర్‌నగర్ అభ్యర్థిగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థిగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్లు ఖరారు అయినట్లు తెలిసింది. 119 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే నేపథ్యంలో సామాజిక సమీకరణాలు కూడా జోడించి ప్రకటించింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం లో రెండు బీసీ వర్గాలకు సీట్లు కేటాయించాలని అదిష్టానం నిర్ణయించినట్లుగా తెలిసింది. కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఆ విధానాన్ని పాటించినట్లయితే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించాల్సి ఉంది. ఆ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని సెగ్మెంట్లలో రిజర్వేషన్ తీసివేయగా మిగిలిన అన్ని స్థానాల్లో రెడ్డి సామాజిక వర్గాలే టిక్కెట్లకు పోటీ పడుతున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఆలేరు, జనగాం సెగ్మెంట్‌లకు బీసీ అభ్యర్థులను నిలబెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు తెలిసింది. స్క్రీనింగ్ కమిటీ 19 మంది జాబితాను వడపోసి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ పంపించిన తరువాత ఆ జాబితాను ఏఐసీసీ విడుదల చేయనున్నది. పార్టీ కోసం కష్టపడే వారందరికి ఏదో ఒక రకంగా న్యాయం చేసేలా చూస్తానని అందుకు ప్రతి ఒక్కరూ ఇక్కడ దక్కిన వారంతా అభ్యర్థుల ఎంపికలు గెలుపు అవకాశాలకు కల్పించాలని నేతలకు సూచిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థుల ఎంపికలు గెలుపు అవకాశాలనే ప్రధానంగా పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను నిర్ణయిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# పోటీ చేసే అభ్యర్థులు ఫుల్ ..

మొదటి పేజీ తరువాయి

ఆశావాహులు టికెట్ కోసం ధరఖాస్తులు పెట్టుకున్నారు. ఎన్నికల నాటికి ఓటు బ్యాంకు పెంచుకుంటుందా లేదా అన్నడి వేచి చూడాల్సిందే. వాస్తవంగా ఆలేరు నియోజకవర్గంలో యాదవ, గౌడ సామాజిక వర్గం బలంగా ఉంది. ఈ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బూర నర్సయ్యగౌడ్, డా.కాసం వెంకటేశ్వర్లు, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, సుదగాని హరిశంకర్‌గౌడ్‌లు బిజేపీ తరుపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలంటూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. కాగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల బీజేపీలో చేరిన పడాల శ్రీనివాస్ సైతం తనకున్న పాత పరిచయాలతో పాటు తన కేడర్ బలంగా ఉందని, తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని బీజేపీ రాష్ట్ర అగ్ర నేతలకు విన్నవించుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా బిజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా మార్పులు జరిగిన తరువాత సంస్థాగతంగా పార్టీ తరుపున ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో క్యాడర్ తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రత్యేకంగా మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారధ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోటీ చేసే బీజేపీ అభ్యర్థుల ఎంపిక కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ తరుపున పోటీ చేయడానికి అభ్యర్థులు పోటీ పడి ధరఖాస్తులు చేసుకుంటున్నారే తప్ప పార్టీ క్యాడర్‌కు జోష్ నింపలేకపోతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాగా ఓ దశలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ధీటుగా త్రిముఖ పోటీకు సిద్ధంగా ఉన్న బీజేపీ ఎందుకింత దిగజారిపోయిందన్న దానిపై పార్టీ అధిష్టానం రంగంలోకి దిగి విచారణ చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తుంది. ఆలేరు నుండి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే నాయకుడిని తక్షణమే ప్రకటించి పార్టీ శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపాలని కోరుతున్నారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి తగు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో తీరని నష్టం జరిగే అవకాశం ఉందని ఆ పార్టీ కార్యకర్తలు, అభిప్రాయ పడుతున్నారు. పార్టీని బలోపేతం చేయకపోగా ఇప్పటికే ఉన్న కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపలేకపోతున్నారు. ఓ వైపున ఎన్నికలు దగ్గరపడుతుండగా ఇతర పార్టీ నాయకులు ప్రచారాన్ని ప్రారంభించి దూకుడుగా వ్యవహరిస్తుంటే ఆలేరులో క్యాండిడేట్ ఎవరో తెలియకపోవడంతో కాషాయ క్యాడర్ తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. బండి సంజయ్ ఇచ్చిన స్పూర్తితో ఎంతగా ఎగసిపడిన బీజేపీ ఓ దశలో త్రిముఖ పోటీకు సిద్ధమై ఆలేరు నియోజకవర్గంలో బిజేపీ ఖాతాలో వేసుకుంటామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు. ప్రస్తుతం నాయకత్వలేమితో కార్యకర్తలు అందరూ అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్న వాతావరణం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న ఆ పార్టీ జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు ఏ మేరకు కార్యకర్తలకు భరోసా కల్పిస్తారో అన్న సందేహం వ్యక్తం అవుతుంది. నాయకత్వలేమితో కార్యకర్తలు అందరూ అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారు. కొందరు నిద్రావస్థలోకి జారుకోగా మరికొందరు ఇతర పార్టీలో చేరుతున్నారు. దీంతో బీజేపీ తీరు ఎప్పటిలాగే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. సత్వరమే అధిష్టానం తేరుకుని చర్యలు చేపట్టకపోతే ఆలేరులో బీజేపీ పార్టీకి తీరని నష్టం జరిగే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# యువత స్వయంకృషితో ఎదగాలి : ఎంపిపి దూదిపాల



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** యువత స్వయంకృషితో ఎదగాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లిలోని హైదరాబాద్ రోడ్డులో పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహనుమాన్ మోటార్స్‌ను గురువారం ప్రారంభించారు.మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన అక్కనబోయిన శివ గత కొన్ని సంవత్సరాలుగా కార్ మెకానిక్ నేర్చుకుని స్వతహాగా శ్రీహనుమాన్ మోటార్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు.ఈషాప్ ఓపెనింగ్‌కు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యువత ఏదో ఒక పనిలో నైపుణ్యత సంపాదించి ముందుకెళ్లారన్నారు. ప్రస్తుతం కార్ల వాడకం ఎక్కువగా ఉండడంతో మంచి ఉపాధి ఉంటుందని వారన్నారు. కార్యక్రమంలో దూదిపాల శ్రీధర్‌రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము,మంగ్యానాయక్, హనుమంతు, అంజి, కొండల్, కిట్టు, వెంకట్, ప్రవీణ్ ,రామలింగం, వెంకన్న పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజికి ఘన నివాళి

**చండూరు,21సెప్టెంబర్,(ప్రభాతవార్త) :**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి వర్ధంతిని గురువారం చండూరులో పద్మశాలి నాయకులు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్య క్షుడు జూలూరి శ్రీనివాసులు,కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంక టేశం, మార్కండేయ దేవాలయం చైర్మన్ రావిరాల నగేష్, మాస్టర్ వీవర్ల సంఘం అధ్యక్షుడు జూలూరి ఆంజనేయులు , కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీను, చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,భావనాఋషి యూత్ అధ్యక్షుడు గంజి వెంకటేశం, నాయకులు గంజి యాదగిరి, ఏలే శేఖర్, రాజోలు జగదీశ్వర్, సంగెపు శ్రీనివాసులు, గంజి భిక్షం,చిట్టిపోలు వెంకటేశం, తిరందాసు నందు, రావిరాల అశోక్, చెరుపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి స్రవంతి సృజనమణి పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చండూరు,21సెప్టెంబర్,(ప్రభాతవార్త) :**



మాజీ మంత్రివర్యులు ,స్వర్గీయ పాల్వాయి గోవర్ధన రెడ్డి సతీమణి పాల్వాయి సృజనమణి బుధవారం రాత్రి మృతి చెందారు. ఆమె పార్థీవ దేహానికి పలువురు పూల మాలలు వేసి నివా ళులర్పించారు. పాల్వాయి సృజన మణి పార్థీవ దేహానికి మునుగోడు ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిదంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు బరిగెల వెంకటేష్, ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న, అమీద్, మాదగోని అరుణ్‌కుమార్ తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని చిన్నకొండూరు చౌరస్తాలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఆయన ఈ ప్రాంతానికి మంత్రిగా, చేనేత నాయకుడిగా కార్మికులకు, చేనేత రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల భిక్షపతి, మాజీ ఎంపిపి చిక్క నర్సింహా, బడుగు మాణిక్యం, తిరందాసు ధనుంజయ్య, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి పరమేష్, నాయకులు గోశిక నర్సింహా, గుర్రం నర్సింహా, అమృతం దశరథ, గోశిక బాలరాజు, ధనుంజయ్య, బడుగు అంజయ్య, వినయ్, అంజయ్య, వెంకటేశం, ఊడుగు మల్లేశం తదితరులున్నారు.

## టియుడబ్ల్యుజే (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శిగా పి.లక్ష్మీకాంత్ నియామకం

**మునుగోడు సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**



టియుడబ్ల్యుజే (ఐజెయు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా పి.లక్ష్మీకాంత్ నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి కృష్ణారెడ్డి, మారబోయిన మధుసూదన్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నల్గొండలో జరిగిన సమావేశంలో ఈ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రెస్‌క్లబ్ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దోటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

**బీబీనగర్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఇందిరమ్మ కాలనీ, ఇబ్రాహింపల్లి కుంట, రంగాపురం, బ్రాహ్మణపల్లిరోడ్డు, పోచంపల్లి రోడ్డు, గోకుల్ నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, పంజాల పెంటయ్య, సామల వేణు, గోరుకంటి నరేష్, కాసుల మహేష్, ఉప్పలంచి రమేష్, భరత్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి, వంశీ, నర్సింగ్, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి దళితుల వినతి

**బీబీనగర్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**



నిరుపేదలకు దక్కాల్సిన దళిత బంధు కొంత మంది బిఆర్ఎస్ నాయకులు సొంతంగా నిర్ణయించి కొన్ని పేర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో దళిత నాయకులు నిజమైన లబ్ధిదారులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కేటాయించడం పట్ల దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మంద మాధవులు, బూడిద యాదగిరి, కాడిగళ్ల ముత్యాలు, గోపి లక్ష్మణ్, బండారి యాదగిరి, కాడిగళ్ల భూపాల్, కృష్ణ, గణేష్, మంద కొండల్ తదితరులున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలను గురువారం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. వేడుకల్లో సూరెపల్లి శివాజీ, వంగరి రఘు, మేకని రామకృష్ణ, విడం సాయి, కిషోర్, మేకని యాదగిరి, విడం వెంకటేశం, శ్రీను, దాసు, సత్యనారాయణ, అశోక్, లక్ష్మీనారాయణ, అంబరీష, సత్యనారాయణ తదితరులున్నారు.




## గణనాథుడికి ప్రత్యేక పూజలు

**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగోరోజు మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల కళ్యాణ మండపం లో గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నెల కొల్పిన వినాయకుడి మండపంలో గురువారం సర్పంచి రత్నం పుష్పమ్మ నర్సింహా, పలువురు పాలక మండలి సభ్యులతో కలిసి మండపంలోని గణనాథుడిని దర్శించుకున్నారు. పూజారి రాగిచెడు జయంత్ కుమార్ శర్మ ప్రత్యేకపూజలు చేసి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. విఘ్నాలు తొలగాలి ప్రతి కుటుంబం సిరి సంపదలతో తులతూగాలని ఆమె కోరారు. ఈకార్య క్రమంలో వార్డు సభ్యులు గోపగోని నర్సింహా, బొడిగె బాలరాజు, బుస్సు లింగస్వామి,మాలిగె వాణిలింగస్వామి, దుబ్బ కుమారస్వామి, అన్నెబోయిన వెంకటేష్, మైళ్ల పరమేష్, బుస్సు మధుసూధన్, గోపగోని నర్సింహా, పానుగుల్ల వెంకటేశం, బొడిగె బక్కశెట్టి, కొయగూర వెంకటేష్, అనంతుల నర్సింహా, గోపగోని అచ్చయ్య, చెన్నయ్య, ముస్కు వెంకటేష్, రత్నం రవి పాల్గొన్నారు. చీచీ

## రెడ్డిపల్లి ముత్తమ్మ మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం

**కట్టంగూర్, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్ గారి మాతృమూర్తి రెడ్డిపల్లి ముత్తమ్మ అనారోగ్యంతో మరణించడంతో గురువారం ఆమె మృతదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే చిరుమర్తి వెంట ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, పార్టీ నాయకులు, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, రెడ్డిపల్లి సైదులు, రెడ్డిపల్లి మనోహర్,రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు ఉన్నారు.

## మృతికి కారకునికి రెండేళ్ల జైలుశిక్ష

**డిండి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)**

ట్రాక్టర్ ప్రమాదంలో ఒకరి మృతికి కారకుడైన ఒక వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్షతోపాటు రూ.వెయ్యి జరిమానా విధించినట్లు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం 2017లో టి.గౌరారంనకు చెందిన పేర్ల కృష్ణయ్య, ఇరుగుడిండ్ల రవీందర్ ట్రాక్టర్‌పై వెళ్తుండగా రవీందర్ కిందపడి మృతిచెందాడు. ఇందుకు కారకుడైన పేర్ల కృష్ణయ్యకు రెండు సంవత్సరాల జైలుశిక్షతోపాటు రూ.ఒక వెయ్యి జరిమానాను జిల్లా న్యాయస్థానం విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

# అంగన్‌వాడీ సమస్యలపై వినాయకునికి వినతి పత్రం

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 21:*

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వినాయకునికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రోజు 12 నుంచి 14 గంటలు పని చేయిస్తూ ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని తక్షణమే వీరందికి కనీస వేతనం 26వేలు అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. శాంతి యుతంగా సమ్మె చేస్తున్న వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తూ అక్రమంగా సెంటర్ తాళాలు పగలగొడుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. వీరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు 5 లక్షల రూపాయలు సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం



గ్రాడ్యుటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, ప్రసన్నలక్ష్మి, అచ్చమ్మ, అరుణ, శ్రీదేవి, కాశమ్మ, వెంకటమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వానికి పట్టని అంగన్‌వాడిల సమస్యలు

*నడిగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని 11 రోజులుగా అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. వేతనాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ సర్వీసు క్రమబద్ధీకరించకపోవడం సరైంది కాదన్నారు. అంగన్‌వాడి కేంద్రాల బలోపేతానికి చిన్నారుల సంక్షేమానికి వారు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని కోరారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*నడిగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



స్థానికంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం కోదాడ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌పథకాలు పేదలకు వరం లాంటిదన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ పుట్ట రమేష్‌గౌడ్, తహశీల్దార్ నాగేశ్వర్‌రావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రత్యేక హెల్త్ మేళా

*నడిగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వవైద్యశాలలో ఈ నెల 22న ప్రత్యేక హెల్త్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆయుష్మాన్ భవ నోడల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్‌మెడిసన్, జనరల్ సర్జరీ, మానసిక వైద్యులు చెవి, ముక్కు, గొంతు, మెడ వైద్యులు, కంటివైద్య నిపుణులు, మానసిక వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సంబంధిత సమస్యలు ఉన్న వారు శిబిరానికి హాజరై ఉచిత వైద్యం పొందాలన్నారు. వివరాలకు ఆస్పత్రిలో సంప్రదించాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 21:*



హాలియా పట్టణంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు కుక్కదాల అంజనేయులు అధ్యక్షతన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీను, పొదిల కృష్ణ, మజహర్, సుధారాణి, పాంపాటి శ్రీను, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, తక్కెళ్లపల్లి సైదులు, బోంగరాల ఏసురాజు, కమతం రామాంజిరెడ్డి, హనుమంతరావు, మల్లారెడ్డి, కొంగరి రవి, సైదులు, నారాయణ, నాగరాజు, కిషోర్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత లక్ష్మణ్‌బాపూజీ


*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 21:*



బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, దూళిపాల రామచంద్రయ్య, దుండిగల శ్రీను, రామలింగయ్య, మాతంగి కాశయ్య, సైదాచారి, గోపిశెట్టి సైదులు, పోతుగంటి తిరుమల్, రమేష్‌నాయక్, వీర్రాజు, నర్సింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 21:*



హాలియా మున్సిపాలిటీకి చెందిన వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి మాతృమూర్తి వద్దిరెడ్డి లక్ష్మమ్మ దశదినకర్మలో గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అమెచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, అంకతి వెంకటరమణ, మల్లారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, మేకల నాగిరెడ్డి, సత్యంరెడ్డి, అబ్దుల్ కరీం, వెంకన్న, గాలి నరేందర్‌రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, తారకరాముడు, ఇస్రం లింగస్వామి, కోటయ్య, బ్రహ్మచారి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

ఈ నెల24న నార్కట్‌పల్లి పట్టణంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ వివిధ హోదాలలో ఉన్న సీనియర్ నాయకులు తప్పక హాజరు కావాలని మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

*నడిగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద వేడుకలను గత నాలుగు రోజులుగా ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, వల్లాపురం గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. పలువురు పీటలపై కూర్చున్నారు. రోజుకో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తుండడంతో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# మొక్కలు నాటిన పిఎసిఎస్ పాలకవర్గం

*నడిగూడెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆవరణలో గురువారం పాలకవర్గం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ పుట్ట రమేష్‌గౌడ్ మాట్లాడుతూ నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయ ఆవరణలో చెట్లు లేకపోవడంతో మొక్కలను నాటి పెంచే కార్యక్రమం చేపట్టామన్నారు. సంఘ పరిధిలో 376 మంది రైతులకు రుణమాఫీ వర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రాములు, డైరెక్టర్లు కోటిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

*చండూరు,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల భగత్‌సింగ్ నగర్‌లో 4వ రోజు అత్యంత వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం ఏకాలపు లావణ్య దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బన్ని, ఏకాలపు రామచంద్రయ్య, పూజారి బవాండ్ల కొండయ్య, వెంకటేశం, బుచ్చమ్మ, కవిత, వైభవ్,శివ, తదితరులు ఉన్నారు.



# రాజన్న ఆలయ నిధుల మళ్లింపు జీవోను వెనక్కి తీసుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుంచి కామారెడ్డి జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు కేటాయించాలన్న జీవోను వెంటనే రద్దు చేయాలని, సిఎం వైఖరికి నిరసనగా ఈ నెల 23వ తేదీన వేములవాట పట్టణం బంద్‌కు పిలుపునిచ్చామని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ అన్నారు. వేములవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కామారెడ్డి నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నందున, అక్కడ లబ్ధి పొందేందుకు ఐదు కోట్ల నిధులను కేటాయిస్తామన్న నిర్ణయాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు. దేవాదాయ శాఖ అధికారులకు సంబంధం లేకుండా జీవోలను విడుదల చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో వేములవాడలో కెసిఆర్ పర్యటించినప్పుడు తన పెళ్లి ఇక్కడ జరిగిందని, రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా వంద కోట్లు ఇస్తామని, హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. వేములవాడకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి కేటాయించిన డబ్బులు ఇవ్వాలని, ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని, రాజన్న ఆలయం నుంచి




డబ్బులు తీసుకుపోతే ఊరుకునేది లేదని, జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్‌చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు అన్నారం శ్రీనివాస్, గొడిశెల శ్రీనివాస్, అనిల్ తదితరులున్నారు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ముందు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దక్షిణ కాశీగా పేరొందిన రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఏట వంద కోట్లు ఇస్తామని మాటలు చెప్పి మరిచిన కెసిఆర్ ఈ రోజు కామారెడ్డిలో కెసిఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నందున వేములవాడ రాజరాజేశ్వర సొమ్మును ఐదు కోట్లను కామారెడ్డి జిల్లాకు మళ్లించడాన్ని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. రాజన్న ఆలయాన్ని డెవలప్‌మెంట్ చేయాల్సిందిపోయి వేరే జిల్లాకు గతంలో 50లక్షలు ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లాకు తీసుకెళ్లారని ఆరోపించారు. ఇప్పుడు ఐదు కోట్ల రూపాయలను రాజన్న సాక్షిగా జీవో విడుదల చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏది అయితే జీవోను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్‌చేశారు. టెంపుకు సంబంధించిన ఆదాయాన్ని వేములవాడకు సంబంధించిన పరిసరాల అభివృద్ధికి వాడాలని చెప్పి రాజన్న సాక్షిగా ఇచ్చిన హామీలు



నెరవేర్చలేదని, ఇప్పటికే కెసిఆర్ రాజన్నకే శటగోపం పెట్టిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే కెసిఆర్ మాత్రమేనని, రాజన్నను మోసం చేసిన, రాజన్న సొమ్మును తింటే పుట్ట గతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, వస్తాదు కృష్ణ, దూలం భూమేష్ గౌడ్, బొజ్జ భారతి, కోలకాని రాజు, సాబీర్, వనపర్తి శంకర్ తదితరులున్నారు

# కవిత పోరాటం ఫలితంగా మహిళలకు సువర్ణావకాశం

**- రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం ఫలితంగా మహిళలకు సువర్ణావకాశం దక్కిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్లు కావాలన్నది ఈనాటి కోరిక కాదని, ఇది మూడు దశాబ్దాలుగా నలుగుతున్న సమస్యని పేర్కొన్నారు. ఆకాశంలో సగమైన మహిళలకు చట్ట సభలలో మాత్రం సరి అయిన ప్రాతినిధ్యం లభించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఒక దశాబ్దం కింద కాంగ్రెస్ పార్టీ వారు తూతూ మంత్రంగా మహిళా రిజర్వేషన్ల బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారని, ఆ తరువాత మహిళా రిజర్వేషన్లు అన్నది కేవలం నినాదాలకే పరిమితమై పోయిందని, ఈ అంశాన్ని భూజానికెత్తుకున్న తెలంగాణ ముద్దుబిడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎంఎల్సి కల్వకుంట్ల కవిత చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని నినదించారని, లోక్ సభలో పలు మార్లు ఈ అంశాన్ని లేవనెత్తారని, అంతేగాక, ఈ అంశంపై ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ఒక రోజు నిరాహార దీక్ష చేశారని గుర్తు చేశారు. మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు దక్కేదాకా విశ్రమించేది లేదని గర్జించారని, ఆమె పోరాటానికి గుర్తింపు లభించిందని, దేశంలోని 18 పార్టీలు ఆమెకు ఈ సమస్య మీద సంఘీభావం ప్రకటించాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం కవిత



చేసిన నిరంతరం పోరాటంతో మోదీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిందని, పార్లమెంట్ ఉభయ సభలతో బిల్లు పెట్టి, హడావుడిగా పాస్ చేయిస్తున్నారని, ఈ బిల్లు పాసైతే తప్ప తమకు మనుగడ లేదని గ్రహించిన మోడీ సర్కారు గత్యంతరం లేని పరిస్థితుల్లో కవిత డిమాండ్‌కు తలొగ్గిందని పేర్కొన్నారు. కవిత చొరవకు, ధైర్యానికి, పట్టుదలకు తెలంగాణ ప్రజలే కాక యావత్తు భారత దేశ మహిళా లోకం ఆమెకు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోకల్వకుంట్ల కవితను కోలేటి దామోదర్ కలిసి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

దేవరకొండ,21సెప్టెంబర్,ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం బసి గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ,శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. క్రీడాకారులకు, కళాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెలుగురి వల్లపురెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, ఆర్‌సివో షేకిన, ప్రిన్సిపాల్‌రజిత, గోపాలకృష్ణ, చంద్రయ్య, బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు స్కిన్ వ్యాక్సిన్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో పశువులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ముందస్తు చర్యగా లంపి స్కిన్ వ్యాక్సిన్‌ను స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌ల ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి మరియు సిబ్బంది అందజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

చింతపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త :



చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సహాయక మహిళ, విఓలచే స్వచ్ఛత, సమ్మేళనాలు, మహిళలచే రంగోళి, శ్రమదానం, తడి పొడి చెత్త వేరు చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, పంచాయతీ కార్యదర్శి వంశి, వార్డు సభ్యులు పి. అయోధ్య, విఓలు చైతన్య, విజలక్ష్మి, స్వయం సహాయ సంఘ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా గురువారం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను తెచ్చింది, ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరింపబడతాయని, అందుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని గణనాధుని కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కన్నెబోయిన లక్ష్మయ్య, పూజారి శివ ప్రసాద్, శ్రీపతి గణేష్, గ్రామస్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అయిన గురువారం ఆదిదేవుడిని భక్తులు భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఉదయం సాయంత్రం రెండు పూటలు భక్తితో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటిల్లిపాదిపై గణపయ్య కటాక్షం ఉండాలని ప్రార్థించారు. జిల్లా కేంద్రంలోని సాయిని వాడలో వెలసిన సాయి గణేష్ మండలంలో గణపయ్యను ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు చేశారు. అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టుకుని స్వామిని భక్తితో స్మరించారు. మరికొన్ని మండపాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**...బుషిపాక శాంతికుమార్‌మాదిగ**

*నాంపల్లి,21సెప్టెంబర్,(ప్రభాతవార్త :*

ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని నాంపల్లి మండల శాఖ ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు బుషిపాక శాంతి కుమార్ మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలోరాస్తారోకో నిర్వహించారు. ఎక్కడి వాహనాలను అక్కడే దిగ్బంధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18నుండి 22వరకు జరిగే పార్లమెంటు సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని అన్నారు.వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టనిఎడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని,వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షులు జోకు యాదయ్య, బుషిపాక వెంకటయ్య, మంగి మహేష్, అంబేద్కర్, బట్టు గిరిబాబు, వంగూరి చంద్రయ్య, పుష్పాక కరుణాకర్, కాటిక రమేష్, వంగూరి సాయులు,కాటిక పవన్, పరిటాల రవి,బుర్రి లింగస్వామి, రామకృష్ణ,రామలింగం, సుదాకర్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.



# హిల్ కాలనీ ఆఫీసర్స్ క్లబ్‌ను ప్రైవేటుపరం చేయొద్దని వివిధ పార్టీల నాయకుల ధర్నా

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త):*

హిల్‌కాలనీ ఆఫీసర్స్ క్లబ్‌ను ప్రైవేట్ వ్యక్తిగతం పరం చేయొద్దని దానిని కాపాడి ఇండోర్ స్టేడియంగా ఏర్పాటు చేయాలని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు గురువారం హిల్ కాలనీ ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మద్దునూరి రాంబాబు, నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ బిన్నీ మాట్లాడుతూ సాగర్ డ్యాం నిర్మాణ సమయంలో అధికారుల ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్ ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి అన్యాక్రాంతం చేయకూడదని నందికొండ మున్సిపాలిటీ అప్పగించి ఇండోర్ స్టేడియంగా ఏర్పాటుచేస్తే ఈ ప్రాంత ప్రజలకు యువతకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రాజెక్టు అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలనే ఆలోచనను నిరసిస్తూ చీఫ్ ఇంజనీర్ డౌన్ డౌన్ అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంగరాల శ్రీను, సిపిఎం నాయకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,21సెప్టెంబర్,(ప్రభాతవార్త :*

పేదలు ఆత్మగౌరవంగా బ్రతికేందుకు సిఎం కెసిఆర్ డబుల్ బెడ్రూం పథకం తీసుకురావడం జరిగిందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం 25 ఇండ్లను లబ్దిదారులకు ఎమ్మెల్యే పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూం దక్కాలన్నదే సిఎం కెసిఆర్ ఆలోచన అని,సొంత స్థలం ఉన్న పేద వారి ఇండ్ల నిర్మాణానికి 3 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా సిఎం పాలన సాగిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మాజి మండల పార్టీ అధ్యక్షుడు నట్వగిరిధర్, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు,దండెకార్ ప్రసాద్, ఎల్లంకి అశోక్, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# మణిపాల్ ,మల్లికార్జున్‌ల మృతి బాధాకరం

**..కంకణాల శ్రీధర్‌రెడ్డి**

*చింతపల్లి,21సెప్టెంబర్,(ప్రభాతవార్త :*



చింతపల్లి మండలం నరసర్లపల్లి గ్రామ శివారులో నాగార్జున సాగర్ -హైద్రాబాద్ హైవే పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో చింతపల్లి మండల కుర్మపల్లి గ్రామ యువకులు పట్నం మణిపాల్, వనం మల్లికార్జున్‌లు మృతి చెందారు. గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్‌లు వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్నినింపి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారివెంట బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్, కురంపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎంపిటిసి అనిత శ్రీశైలం,దావా శ్రీనివాస్, పగిల్లా సాగర్, బొడ్డు మహేష్,గౌడుగు శ్రీనివాస్,నల్ల సైదులు,కుకుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, కట్ట సైదులు, కిరణ్, బిజెపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులను దోపిడి చేస్తున్నారు

**...జూలూరి వెంకటరాములు**

*దేవరకొండ,21సెప్టెంబర్,(ప్రభాతవార్త :*

మధ్యాహ్నభోజన కార్మికుల రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రెండవరోజు దేవరకొండ మండల విద్యాధికారి కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన సమ్మెల్లో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట రాములు పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులను దోపిడి చేస్తున్నారని ,గత 6నెలలుగా పెండింగ్ బిల్లులు రాక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వంటగదులు లేక ఎండకు వానకు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని , కనీస వేతనం 18వేలు,గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు జంపుల జంగమ్మ, ఏఐటియుసి మండల కార్యదర్శి అల ముని మల్లయ్య, పద్మ,ధనలక్ష్మి, శోభారాణి, యూన్నీ, స్వాతి, పాల్గొన్నారు.







# వినాయక మండపాల్లో అమిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు

*చిట్యాలరూరల్,సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త*




వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని తాళ్లవెల్లంల, వెంబావి గ్రామాల్లో ప్రత్యేక మండపాల్లో ఏర్పాటుచేసిన గణనాథులను గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గురువారం సందర్శించారు. గణేషుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాలు కప్పి సన్మానించారు. ప్రజలకు విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అందించాలని, రాష్ట్ర ప్రగతికి విఘ్నాలు రాకుండా చూడాలని విఘ్నేశ్వరున్ని ప్రార్ధించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి జనగాం నర్సింహ,కల్లూరి మల్లారెడ్డి, నక్క జానయ్య, బత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్**

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 21(ప్రభాతవార్త*



వినాయక నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని చిట్యాల ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ అన్నారు.మండలంలోని పేరేపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లోని గణనాథులను ఆమె కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వినాయకుడు అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగించి మంచి జరిగేలా చూడాలని, ప్రజలందరూ ఆయు రారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచి ఆనగంటి కిరణ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి శివకుమార్‌గౌడ్, యువజన అధ్యక్షుడు కొలను శ్రీనివాస్ గౌడ్, నాయకులు బూరుగు మల్లేష్‌గౌడ్, గంగాపురం పాండు గౌడ్, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, అనగంటి గిరి పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్రలో గొప్ప అధ్యాయం

### బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహ



**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కే విధంగా నారీ శక్తి వందన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టి ఆమోదించడం దేశచరిత్రలో గొప్ప అధ్యాయం అని బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ సానుకూలమేనని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించిన దేశంలోని తొలి పార్టీ బీజేపీయేనని తెలిపారు. బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని, అయితే కాంగ్రెస్ మాత్రం అధికారాన్ని అనుభవించింది కానీ, బిల్లును ఎప్పుడూ సభ ముందుకు తీసుకొచ్చేందుకు సాహసం చేయ లేదని విమర్శించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు 'నారీ శక్తి వందన్' బిల్లు ఎంతో కీలకమైనదన్నారు. ఈ బిల్లు మహిళలకు సమాన అవకాశాలతో పాటు వారి గౌరవాన్ని ఇనుమడింప జేస్తుం దన్నారు. నూతనంగా తెస్తున్న ఈబిల్లు సాహసోపేత చర్య అని దీంతో చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ యేనని, బీజేపీతోనే సాధ్యమన్నారు. మూడు దశాబ్దాల మహిళల కళ సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన గురువారం నరసింహ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# ఉరుమడ్లలో రూ.లక్ష పలికిన వినాయకుడి లడ్డూ

**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ప్రసాదం అంటే భక్తులకు పరమ పవిత్రం. ఆలడ్డూ తింటే వినాయకుడి కరుణ కటాక్షాలు లభిస్తాయని నమ్మకం. గణేశుడి చేతిలోని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతారు. నిమజ్జనం రోజు వేలంపాడి మరి చేజిక్కించుకుంటారు. గురు వారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి ప్రతిమ వద్ద ఉంచిన లడ్డూ ప్రసాదం వేలంపాట రూ.ఒక లక్ష పలికింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూవేలం పాటలో అదే గ్రామానికి చెందిన కుంభం నరసింహ రూ.లక్షకు పాడి దక్కించుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు సర్పంచి కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్య యాదవ్‌లు శాలువాతో సత్కరించి, లడ్డూను అందజేశారు. మూడురోజులపాటు పూజలు అందుకున్న వినాయకుడికి శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం కమిటీ సభ్యులు ఉప సర్పంచి ఉయ్యాల లింగయ్యగౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజుగౌడ్, ఆవుల నరసింహ, పాకాల నరసింహ, బొడ్డు వెంకటేష్, సాగర్ల వెంకటేష్, సుంకరబోయిన నరసింహ, దోటి భిక్షం, మర్రి సురేష్, వేముల భిక్షం, సాగర్ల భిక్షం, ఉయ్యాల లింగస్వామి, ఉయ్యాల భాస్కర్, బిల్లా ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణహిత నిమజ్జనం

**నకిరేకల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**

నిమజ్జన ఊరేగింపుల వల్ల కలిగే ట్రాఫిక్ అంతరాయాలు, శబ్ద కాలుష్యాన్ని నివారించుటకు, జలాశయాలలో పోగుపడుతున్న వ్యర్థాలను నిరోధించుటకు ఏకైక మార్గం పర్యావరణహిత నిమజ్జనం (ఎకో ఫ్రెండ్లీ ఇమ్మర్షన్)ప్రతిష్ఠించిన చోటనే మట్టి విగ్రహాన్ని నీటితో అభిషేకించి జరిపే నిమజ్జనం వల్ల ఎంతో సమయం, వ్యయం, శ్రమ తగ్గుతున్నందున అందరూ పర్యావరణహిత నిమజ్జనం ప్రోత్సహించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటి సభ్యులు కె.విద్యాసాగర్‌రెడ్డికోరారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని నారాయణ పాఠశాల ఆవరణలో మట్టి వినాయక విగ్రహ నిమజ్జనంలో పాల్గొని మట్టి ప్రతిమను పెట్టడమే కాకుండా పర్యావరణహితంగా నిమజ్జనము నిర్వహించిన పాఠశాల యాజమాన్యమును అభినందించారు. పర్యా వరణ స్పృహను ప్రదర్శించిన నారాయణ స్కూల్ నకిరేకల్ మున్సిపాలిటీ నకిరేకల్ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ, పర్యావరణ పరిరక్షణ వేదిక సంయుక్తంగా ప్రశంస పత్రమును పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్‌కి అంద జేశారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీరు నాగరాజు, పర్యావరణపరిరక్షణ వేదిక కార్యదర్శి సుధాకర్, జనవిజ్ఞాన బాధ్యులు, నగేష్, శ్రీను, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గణనాధుడికి ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు

**నకిరేకల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని 10 మరియు 16వ వార్డులలో గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నవీన్‌రావు మాధగోని ధనలక్ష్మి నగేష్ గౌడ్, కౌన్సిలర్ ఘర్షకోటి సైదులు, రాచకొండ వెంకన్న, సోమయ్య, యాదగిరి మరియు భక్తులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్టేట్ అసోసియేటివ్ ప్రసిడెంట్‌గా కోట మల్లికార్జునరావు

**కేతేపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



పెరిక కార్పొరేషన్ సాధన సమితి అసోసియేటివ్ ప్రసిడెంట్‌గా కేతేపల్లి మండలం చీకటిగూడెంకు చెందిన కోట మల్లికార్జున్‌రావుని నియమించడం జరిగింది. పెరిక కుల ఐక్యత కొరకు, అభివృద్ధి కొరకు, సంక్షేమం కొరకు పెరిక కుల నిరుద్యోగ యువత మరియు విద్యార్థుల భవిష్యత్ కొరకు పేద వర్ణాలకు ఆర్థిక సహకారం అందించుట కొరకు, మన పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సాధన సమితిని ఏర్పరిచినాము. కావున కోట మల్లిఖార్జునరావు తండ్రి నర్సయ్య పెరిక కుల రాజకీయ ఐక్యతా, పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి స్టేట్ అసోసియేటివ్ ప్రసిడెంట్‌గా నియమించడం జరిగింది. భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణను చురుకుగా పాల్గొని కార్పొరేషన్ సాధనకు కారకులు కాగలరు.




## రాస్తారోకోలో భాగంగా ఎమ్మార్పిఎస్ నాయకులను అరెస్టు చేసిన నకిరేకల్ పోలీసులు

**నకిరేకల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**




రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తలపెట్టిన రాస్తారోకోలో భాగంగా ఎమ్మార్పిఎస్‌కి సబంధించిన నాయకులను నకిరేకల్ పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్టులు చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మదిగ, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సుదర్శన్‌మాదిగ, జిల్లా కార్యదర్శి కందికంటి యాదగిరి మాదిగ, నకిరేకల్ మండల ఇంచార్జి కొత్తపల్లి సైదులు మాదిగ, నకిరేకల్ మండల అధ్యక్షులు జిల్లా చంటి మాదిగ పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపుపై హర్షం

**చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.20లక్షలు నిదులు కేటాయించడం పట్ల గౌడ సంఘం మండలాధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన తేది నిర్ణయించుటకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు. పార్టీలకతీతంగా గౌడ కులస్తులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లును తీసుకురావాలి

**చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధనం చేపట్టారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు ఈ రాస్తారోకో నిర్వహించారు. 29 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం నిర్వహిస్తున్న పాలక, ప్రతిపక్షాలు ఎప్పటి కప్పుడు బూటకపు హామీలతో మాదిగలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కొమ్మిరే స్వామి, ఎంఆర్‌పిఎస్ నియోజక వర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ, ఎర్రసాని గోపాల్, పాలకృష్ణ, నోముల పురుషోత్తం, అంబల ప్రవీణ్ కుమార్, ఉస్కోళ్ళ రవి ఉన్నారు.

# సినీరంగంలో అవార్డ్ రావడం గర్వకారణం

– జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** జాతీయ సినీరంగంలో తెలంగాణకు చెందిన వ్యక్తికి ఉత్తమ సినీ విమర్శకులు అవార్డు అందుకోవడం అందరికీ గర్వకారణమని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జాతీయ ఉత్తమ సినీ విమర్శకులు అవార్డ్ గ్రహీత యం.పురుషోత్తమాచార్యుల సన్మాన కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సినీ విమర్శకులు అవార్డ్ పొందటం తెలుగు జాతి గొప్పదనం అన్నారు. కవిగా, రచయితగా, బాల సాహితివేత్తగా పురుషోత్తమాచార్యులు కృషి చేశారని అన్నారు. జాతీయ స్థాయిలో నల్లగొండ వాసికి సినిమారంగంలో అవార్డ్ రావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ సినీ విమర్శకులు అవార్డ్ గ్రహీత యం. పురుషోత్తమాచార్యులును ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ 400 సినిమా పాటలకు నాలుగు రకాలుగా విశ్లేషించి రాశానని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్, జిల్లా విద్యాధికారి భిక్షపతి, సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం ఉపాధ్యక్షులు మంగ్యానాయక్, పన్నాల అచ్యుత్‌రెడ్డి, కవులు కృష్ణ కౌండిన్య, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, దుర్గాప్రసాద్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ గణేష్, గ్రంధాలయ సిబ్బంది తదితరులున్నారు.

# సంక్షేమ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్

–ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



**మోటకొండూర్, ప్రభాతవార్త :** మోటకొండూర్ సంక్షేమ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాటపల్లి, అమ్మనబోలు గ్రామాల నుండి యాదగిరిగుట్ట గొంగిడి నివాసంలో దాదాపు 200ల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. కేసిఆర్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మూడోసారి ఆలేరు గడ్డపై బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ళ ఇందిరా సత్యనారాయణరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంత్రి రాజు, మండల సెక్రటరి జనరల్ ఎర్ర మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు బీస కృష్ణం రాజు, అమ్మనబోలు గ్రామశాఖ అధ్యక్షుడు భిక్షపతి, కాటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కానుగంటి కొమురయ్య, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మినీ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే భగత్



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

**నిడమనూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** నిడమనూరు తాలూకా కేంద్రంలో మండల యువత విన్నపం మేరకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం మండల కేంద్రానికి విచ్చేసి ఓపెన్ జిమ్, మినీ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. దాంతో పాటు నేటి ను ండే పనులు మొదలుపెడతామని అందుకు గాను యువతను త్రిమెన్ కమిటీగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, నాయకులు రవి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తాటి సత్యపాల్, పట్టణ అధ్యక్షుడు దాసు, పట్టణ అధ్యక్షురాలు కళావతి, యూత్ అధ్యక్షులు భాస్కర్, బొల్లం సైదులు, గన్నేపాక లక్ష్మణ్, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు కెఎస్ఎన్ రాజు, జనరల్ సెక్రటరీ పెదమామ రాజు, కమిటీ సభ్యులు రాజు, పోలే గిరి, వెంపటి పుల్లయ్య, ప్రణయ్, కుంచం వెంకన్న, లక్ష్మణ్, అబ్బాస్, హబీబ్, మహేందర్, బాలరాజు, రాజు, వెంపటి శంకర్, ఉన్నం శ్రీనివాసులు, ఈశ్వర్, పగిళ్ల శివ, చారి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారం గేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి



**వలిగొండ, ప్రభాతవార్త :** మండలంలోని నాగారం – నెమలికాల్వ గ్రామాల మధ్య చౌటుప్పల్ రోడ్డు రైల్వే గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి రైల్వే అధికారులు పరిశీలన చేస్తుండగా నాగారం సర్పంచ్ తీగల కిష్టయ్య గొల్నేపల్లి సర్పంచ్ గూడూరు శివశాంతిరెడ్డి, నెమలికాల్వ సర్పంచ్ వంగాల భిక్షతి, జాలుకాలువ సర్పంచ్ మద్దెల సందీప్‌లు రైల్వే అధికారులను కలిసి ఇక్కడ అండర్ పాస్ నిర్మించవద్దని, ఫ్లై ఓవర్ నిర్మించాలని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో అండర్ పాస్ నిర్మించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ఏడీఎన్ సుధాకర్, ఏడీఈ లక్ష్మణ్, రెవెన్యూ అధికారులు, ఆర్డీవో జగన్నాతరావు, ఆర్.ఐ కరుణాకర్‌రెడ్డి, వర్కట్‌పల్లి సర్పంచ్ మీసాల శేఖర్, సంగం సర్పంచ్ కీసరి రాంరెడ్డి, నాగారం ఎంపీటీసీ బెలిదే సునీత నాగేశ్వర్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాఠశాల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మునుగోడు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** మండలపరిధిలోని జక్కలవారిగూడెం గ్రామపంచాయితీలో నూతనంగా నిర్మించిన ప్రాధమిక పాఠశాల భవనాన్ని గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించి నూతన గ్రామపంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం పలివెల గ్రామంలో సుమారుగా రూ.కోటి 70లక్షలతో సిసి రోడ్లు, బిటి రెన్యువల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకు వెళతానని అన్నారు. దాదాపుగా అన్ని గ్రామపంచాయితీలలో సిసి రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేశామని తెలిపారు. కార్య క్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, పీఆర్‌డిఈ రఘుపతి, ఏఈ రామకృష్ణ, ఎంపివో సుమలతరెడ్డి, ఆర్ అండ్‌బి ఏఈ శిరీష్, సర్పంచ్‌లు జక్కల శ్రీను, గజ్జల బాలరాజు, ఎంపిటిసి చెరుకు కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు మానస, శ్వేత, ఉప సర్పంచ్ జక్కల నర్సింహ, పాలక మండలి సభ్యులు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, నాయకులు పొలగోని సైదులు, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, శరత్‌బాబు, జాజుల సత్యనారాయణ, పెరుమాళ్ల ప్రణయ్‌కుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24గంటల కరెంటు ఇవ్వాలని సబ్‌స్టేషన్ ముందు రైతుల ఆందోళన



**కేతేపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కొర్లపాహడ్ గ్రామంలో గత 15 రోజులుగా కరెంటు సరిగ్గా లేక పొలాలు ఎండిపోతున్నాయని ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక మోటార్ల వద్ద పడిగాపులు పడవలసి వస్తుందని కనీసం మూడు గంటలు కూడా రావట్లేదని మాపొలాలు పొట్ట దశలో ఉన్నాయి. భూమి నెర్రలు పట్టింది అని ఆవేద వ్యక్తం చేశారు. వెంటనే 24 గంటల కరెంటు ఇవ్వాలని రైతులు సబ్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్నారు.

# బండి సంజయ్‌ను కలిసిన గూడూరు నారాయణరెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందిన బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రజాకార్ల సినిమా తీసిన గూడూరు నారాయణరెడ్డిని అభినందించారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుని కర్తవ్యం - కలెక్టర్





*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి భారత పౌరుని ప్రధమ కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కృర్ణన్ అన్నారు. గురువారం మండలంలోని కామినేని మెడికల్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు స్వీప్ (సిసట్మ్యఎటిక్ ఓటర్స్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంపై అవగాహన కల్పించారు.సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, యువత వచ్చే ఎన్నికల్లో క్రియాశీల పాత్ర పోషించాలని అన్నారు.మన అభివృద్ధిని చేసే నాయకులను మన ఓటు ద్వారా మాత్రమే ఎన్నుకోవచ్చని, నచ్చిన అభ్యర్థి లేకపోతే నోటాను ఉపయోగించుకోవచ్చని , 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొంది ఉండకపోతే వెంటనే ఆన్‌లైన్లో ఓటుహక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు ఉన్నా ఇక్కడికి మార్చుకోవచ్చని ఆయన మెడికల్ విద్యార్థులకు సూచించారు .కార్యక్రమంలో భాగంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించడంతో పాటు,ఓటింగ్ విధానం, ఎన్నికల నిర్వహణ గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి , జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, కామినేని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా॥శృతి మహంతి, తహశిల్దార్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి - సిఐటియు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులను రాష్ట ప్రభుత్వం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో అంగన్ వాడీ ఉద్యోగుల దీక్షా శిబిరానికి ఆయన వెళ్ళి వారికి మద్దతుగా ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు.వారు నిరవధిక సమె చేపట్టి 11 రోజులు కావస్తున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు.అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తీర్చడంతో పాటు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.సీనియార్టీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలని, ఇంక్రిమెంటు సౌకర్యం కల్పించాలని, బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని , డిపార్ట్‌మెంటుకు సంబంధం లేని పనులు చేయించకూడదని పేర్కొన్నారు.వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది లక్ష్మి, సైదమ్మ, వేముల లక్ష్మి,నూనె యాదమ్మ, విజయ, ప్రజ్ఞాపురం ఉమ తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

'అనుమానాస్పద స్థితిలో వివాహిత ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం కొండమల్లేపల్లి మండలకేంద్రంలో వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు, మృతురాలి బంధువులు తెలిపిన ప్రకారం కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులో నివాసముంటున్న రమావత్ హతీరాం, పద్మ దంపతుల కుమారుడైన జగన్‌కు ఏడాదిన్నర క్రితం దామరచర్ల గ్రామానికి చెందిన అంజలితో వివాహం జరిగింది. జగన్, అంజలి దంపతులకు నాలుగు నెలల ఆడ శిశువు ఉంది. ఇదిలా ఉంటే గత కొన్ని రోజులుగా అంజలికి ఆమె అత్త మామలతో తగాదా జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈక్రమంలోనే బుధవారం తన నాలుగు నెలల వయసున్న శిశువును ఆడపడుచుకు ఇచ్చి తనగదికి వెళ్లిన అంజలి ఎంతకి తిరిగి బయటికి రాలేదు. దీంతో అంజలి గదికి వెళ్లి చూసిన అత్తకు అంజలి



ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉండడంతో అంజలి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. ఇదిలా ఉంటే ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు గురువారం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా తన కుమార్తె అనారోగ్య సమస్యలతోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి తల్లి దసీ పేర్కొనడం గమనార్హం. తన కుమార్తె మృతికి ఎవ్వరికి ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు లిఖిత పూర్వకంగా తెలియజేయడం అనుమానాలకు తావిస్తుంది.

# రెవెన్యూ డివిజన్ సాధనకోసం కొనసాగిన నిరాహార దీక్షలు

*నాంపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*

నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధనకోసం అఖిలపక్షాలు, రెవెన్యూ డివిజన్ సాధన సమితి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగుతున్న నిరాహార దీక్షలు గురువారంనాటికి 9వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ప్రజలనుండి సంపూర్ణ మద్దతు లభించగా వివిద పార్టీల నాయకులు ఈ ఉధ్యమంలో చురుకుగా పాల్గొంటున్నారు. గురువారం జరిగిన దీక్షల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము భిక్షం మాట్లాడుతూ పూర్వ తాలుకా కేంద్రమైన నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన ఉధ్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.తాను ఉధ్యమంలో పాలుపంచుకుంటానని తెలిపారు. ఎమ్మార్పిఎస్ మండల శాఖ బుషిపాక శాంతికుమార్,సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్,డోలుదెబ్బ మండల కన్వీనర్ పన్నాల మల్లయ్య యాదవ్,సిపిఐ నాంపల్లి మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య,అమరవీరుల ఆశయాల సాధన సమితి అధ్యక్షుడు కోరె సాయిరాం,జాతీయ అంబేద్కర్ యువకేంద్రం అధ్యక్షుడు గాలెంక గురుపాదంలు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఈ ప్రాంత ప్రజల సమస్యలపై మాట్లాడటం లేదని,ఇకనైనా నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేనిఎడల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ నెల 23న వంటావార్పు కర్యాక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల నాయకులు ఎదుల్ల పృద్విరాజ్ పెరుమాండ్ల రాంబాబు, ఎస్కె కాజాబీ, ఖలీల్, పెరుమాండ్ల కృష్ణయ్య, కాటిక సుదాకర్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ దేవా సింగ్‌కు వినతి పత్రం సమర్పించారు.



## అన్ని సౌకర్యాలను త్వరితగతిన కల్పించాలి - కలెక్టర్

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



రాజీవ్ స్వగృహాలో ఇండ్లను, ప్లాట్లను కొన్న వారందరికోసం కాలనీలో విద్యుత్ పనులు, రోడ్లు వంటి అన్ని మౌళిక సదుపాయాలను త్వరితగతిన సమకూర్చాలని అదే విధంగా ఓపెన్ ఏరియాలో మొక్కలు నాటించాలని హౌసింగ్ పిడిని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు.గురువారం దాసరిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇండ్లను,ప్లాట్లను ఆయన సందర్శించి జరుగుతన్న పనులను పరిశీలించారు.ఇంకా ఎన్ని ఇండ్లు ప్లాట్లు మిగిలాయని ఆరా తీయగా 200 ఇండ్లు, 52 ప్లాట్లు మిగిలినట్లు హౌసింగ్ పిడి సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే.శ్రీనివాస్, హేమంత్ కేశవ పాటిల్, ఆర్డిఓ రవి, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, తహశిల్దార్ పద్మ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ షఫీఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి ముత్తమ్మ మృతికి పలువురి సంతాపం

*కట్టంగూర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి సాగర్ మాతృమూర్తి రెడ్డిపల్లి ముత్తమ్మ మృతిచెందడంతో పలువురు నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, మాజీ జడ్పీటిసిలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ముక్కాముల శేఖర్, చెరుకు యాదగిరి, మిట్టపల్లి శివ, మర్రి రాజరత్నం, గోశిక అంజన్‌కుమార్ తదిరులు ఉన్నారు. రెడ్డిపల్లి సాగర్, రెడ్డిపల్లి సైదులు, రెడ్డిపల్లి మనోహర్, రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్నా భోజన కార్మికుల వేతనాలు పెంచాలి

**...నూనె రామస్వామి**

*చింతపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*




మద్యాహ్నా భోజన కార్మికులకు కనీసవేతనం 18వేలు ఇవ్వాలని నూనె రామస్వామి అన్నారు.మద్యాహ్నా భోజన కార్మికుల రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆయన పాల్గొని మాట్లాడుతూ మద్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని,వేతనం 18వేలు,గుర్తింపు కార్డులు,తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు, మద్యాహ్నా భోజన కార్మికుల సంఘం మండల సభ్యులు వెంకటేష్, ఎండి అక్బర్, వెంకటమ్మ, సైదమ్మ, మంజుల, రామేశ్వరి, పగిడిమర్రి అంజమ్మ, స్వాతి పాల్గొన్నారు.

# దివ్యాంగ, లయన్స్‌క్లబ్ వనిత డైమండ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

<u>*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*</u>

విద్య వైద్యానికి లయన్స్‌క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నామని మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ మోహన్‌రావుతీగల అనాన్నరు. గురువారం పట్టణంలోని బృందావన్‌గార్డెన్స్‌లో లయన్స్‌క్లబ్ అఫ్ నల్లగొండ గ్రేటర్ పరిధిలో లయన్స్ క్లబ్ పిజెఎస్ఎస్ దివ్యాంగ, లయన్స్ క్లబ్ అఫ్ మిర్యాలగూడ వనిత, డైమండ్ కార్యవర్గం ప్రమాణ, బాధ్యత స్వీకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావుతీగల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు సైతం లయన్స్ క్లబ్ సేవలు అందిస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ మాట్లాడుతూ దేశ విదేశాలలో లయన్స్ క్లబ్ సేవలతో పలువురి ప్రశంసలు పొందడం జరిగిందన్నారు. మిర్యాలగూడతో పాటు ముఖ్య పట్టణాల్లో ఉచిత కంటి పరీక్షలు, అపరేషన్లు చేయించడంతో పాటు విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ లయన్స్ సేవలు విస్తరించాయన్నారు. కొత్తగా ఏర్పడిన సిజెఎస్ఎస్ దివ్యాంగ, వనిత డైమండ్ కార్యవర్గ సభ్యులు సేవలను




విస్తరించాలన్నారు. లయన్స్‌క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షులుగా కోల సైదులుముదిరాజ్‌తో పాటు కార్యవర్గం, డైమండ్ కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయడంతో లీడర్స్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెఎన్ ప్రసాద్, లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్, కార్యదర్శి లింగయ్య, బిఎంనాయుడు,తో పాటు జాతీయ చెస్ క్రీడాకారిణి కోచ్ లయన్ దివ్యమాశెట్టి, డాక్టర్ జాడి రాజు, సాధినేని శ్రీనివాస్‌రావు, కోల వెంకన్నముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ధరఖాస్తులకు ఆహ్వానం

<u>*త్రిపురారం,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*</u>

స్థానిక మండల వనరుల కేంద్రం ఒప్పంద ప్రాతిపదికన మెసేంజన్ పోస్టుకు అర్హులైన అభ్యర్థులనుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో బాలాజి నాయక్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న మెసేంజర్ పోస్టుకు 18ఏళ్లనుండి 45ఏళ్ల వయసు కలిగిన ఆసక్తి గలవారు ఈ నెల 29లోగా ధరఖాస్తు చేసుకోవాలని,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు 5ఏళ్ల వయో సడలింపు ఉంటుందని అన్నారు.

# బిఎల్‌అర్‌పై గుత్తా అసత్య అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

<u>*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*</u>

సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)పై మంగళవారం అడవిదేవులపల్లిలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గుత్తా సుఖేందర్‌రెడ్డి రాజ్యాంగ బద్ధమైన శాసనమండలి చైర్మన్‌గా ఉంటూ అసత్యాలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. బిఎల్‌అర్ పాత మిర్యాలగూడ నియోజకవర్గంలోని నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెలో జన్మించి అక్కడే విద్యను అభ్యసించి తెలంగాణ ప్రాంతంలో పెరిగిన వ్యక్తి అన్నారు. బిఎల్‌అర్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నా వారు



మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుకూరు బాలు, నాగునాయక్, ఎంపిటిసిలఫోరం జిల్లా సెక్రటరీ బెజ్జం సాయి, సిద్దూనాయక్, రవితేజ, నరేందర్, హన్మంతనాయక్, మాజీ ఎంపిటిసి లింగయ్య, చందు, వినయ్, పల్లీ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా కార్యక్రమంలో మహిళలు ముందుండాలి

<u>*త్రిపురారం,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*</u>

పారిశుధ్యం,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు స్వచ్ఛతనుపాటించి పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలని జెడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు. ఈ నెల 15నుండి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛ హై సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండల మహిళా



సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటి నిర్వహించారు.స్వచ్ఛ కార్యక్రమాలపై సందేశాత్మకమైన ముగ్గులను వేసిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపివో దూపాటి భిక్షం రాజు,స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలఅఉ పడిశల మంగమ్మ,ఎపిఎం ఎస్.అశోక్ కుమార్, సిసిలు దేవ్‌సింగ్,మురళి,హేమ నాయక్, వివిద గ్రామ సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఅర్ఎస్ పార్టీలో 200మంది చేరికలు

<u>*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*</u>

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు, అయన పాలనకు అకర్షితులై బిఅర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామ నుండి కాంగ్రెస్, సిపిఎం పార్టీలకు చెందిన 200మంది కార్యకర్తలు వైస్‌ఎంపిపి అమరావతి సైదులు అధ్వర్యంలో బిఅర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాభి కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తూ ప్రతి ముఖంలో అనందం నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఅర్‌కే దక్కిందన్నారు. దేశం, రాష్ట్రంలోని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందన్నారు.



తడకమళ్ల గ్రామానికి ఇప్పటి వరకు రూ.36కోట్ల 10లక్షలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.15కోట్ల 46 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబు, మండల బిఅర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సర్పంచ్ రవీందర్‌నాయక్, బోగాల శ్రీకాంత్‌రెడ్డి, ముక్క లింగయ్య పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వీర శేఖర్

<u>*త్రిపురారం,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*</u>

నూతన ఎస్ఐగా కైగూ వీరశేఖర్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ గుండు శోభన్ బాబు సిసిఎస్‌కు బదిలి అయ్యారు.



ఆయన స్థానంలో ఇప్పటివరకు సిసిఎస్‌లో విధులు నిర్వహించిన వీరశేఖర్ త్రిపురారం మండలానికి బదిలై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు "నిజం చెప్పండి,న్యాయం పొందండి"ప్రాతిపదికన ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తామన్నారు. వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుని నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయనను ఏఎస్ఐ సత్తురామయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సన్మానించారు.

## సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరిన సామాజిక కార్యకర్త

<u>*మునగాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*</u>

65వ నెంబర్ జాతీయ రహదారిపై మునగాలలోని బస్టాండ్ సమీపంలో మసీద్ ఎదురుగా గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్‌రావును కోరారు. గురువారం మునగాల మండలంలో పలు పనుల పరిశీలన నిమిత్తం వచ్చిన కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతిప్రతం అందజేశారు. అసంపూర్తిగా వదిలివేసిన సర్వీస్ రోడ్డును స్వయంగా వచ్చి పరివీలించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో జాయింట్ కలెక్టర్‌ను పంపించి ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని సంబంధిత వర్క్స్ బోర్ట్, ఆర్అండ్‌బి ఆఫీసర్‌లతో మాట్లాడి సర్వీస్ రోడ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ రాధారెడ్డి, స్థానిక గ్రామ పెద్దలు ఉప్పుల యుగందర్‌రెడ్డి, ఉడుం కృష్ణ, దేవినేని కొరివిరాభద్రరావు, అన్నంతు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫైలేరియా వ్యాధిపై అవగాహన

<u>*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధి నివారణపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితీ, అసిస్టెంట్ అధికారి షాముద్దీన్ పాల్గొని మాట్లాడారు.



ఐలేరియా బారిన పడిన వ్యాధిగ్రస్తులు ఫైలేరియాకు గురైన అవయవాను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ఆ విధానంపై అవగాహన కల్పించారు. ఫైలేరియా వారి శరీరములో ఏ అవయవానికి ఫైలేరియా సోకి ఉండి ఇబ్బంది పెడుతుందో ఆ అవయవమును ఏ విధంగా శుభ్ర పరుచుకోవలేనో చూపించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ స్రవంతి, లింగమూర్తి, పీహెచ్ఎన్ అనంతలక్ష్మీ, హెచ్ ఈఓ చంద్రశేఖర్‌రాజు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేషుని నిమజ్జనం

<u>*మోతె, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం పాఠశాల సిబ్బంది విద్యార్థులు వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మట్టి వినాయకుని విగ్రహమును గ్రామంలో ఊరేగిస్తూ ఆటపాటలతో స్థానిక తుమ్మలచెరువులో నిమజ్జనం నిర్వహించారు.



## గర్భిణీలకు పౌష్టికాహారం తీసుకోవాలి

<u>*త్రిపురారం,21సెప్టెంబర్,ప్రభాతవార్త :*</u>

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువుకు జననంకోసం బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆయుష్ వైద్యులు డాక్టర్ రాదిక అన్నారు .గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



బాలింతలు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఆరోగ్య లక్ష్మి పథకం కింద మధ్యాహ్న భోజనం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ప్రతినెల వైద్యుల సలహామేరకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడి అంగన్వాడీ కేంద్రాలు అందించే పోషకాహారాన్ని పొందాలని తెలిపారు. రక్తహీనత లేకుండా ఆర్యోగవంతమైన శిశువులకు జన్మనివ్వడానికి గర్భిణీస్త్రీ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖసూపర్వైజర్లు కమల, లలితకుమారి, ఐసిడిఎస్‌సూపర్వైజర్లు షేక్ ఫరీదా బేగం, నాగమణి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల మొండి వైఖరి వీడాలి



భువనగిరి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల మొండి వైఖరి వీడి వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెలో పాల్గొని ఆయన మాట్లాడుతూ .. కేంద్ర, ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏళ్ళ తరబడిగా పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామకుమారి, అంగన్‌వాడీ టీచర్‌లు ఆయాలు పాల్గొన్నారు.

## పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయం

సూర్యాపేట,సెప్టెంబర్21(ప్రభాతవార్త;

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం హర్షించ దగ్గ విషయమని శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షురాలు ఊర గాయత్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుందని, మహిళా బిల్లును వెంటనే అమల్లోకి తెచ్చి, ఓ బి సి మహిళలను చేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికలలోపే ఓ బి సి మహిళా రిజర్వేషన్ బిల్లును అమలులోకి తెస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎక్కడైతే మహిళను గౌరవించబడతారో అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారన్న నిజం ఇప్పుడు కలగానే మిగిలిపోతుందని తెలిపారు. ఈ బిల్లుకు సహకరించిన ప్రతి ఒక్క పార్టీకి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ బీసీలు బాగుపడాలంటే చట్టసపోసుల్లోకి వెళ్లి వాళ్ల సమస్యల మీద పోరాడినప్పుడే అవి చట్ట రూపంలోకి దాలుస్తాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల భ్రూణ



హత్యలు, ఆత్మహత్యలు ఆగుతాయని అన్నారు. రిజర్వేషన్లు కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా చట్టసభల్లో ప్రవేశించేందుకు కూడా ఓబీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కేవలం మహిళలు గ్రామానికి మండలానికి మాత్రమే పరిమితం అవుతున్నారని ఓబీసీ బిల్లు వెంటనే అమలు చేస్తే మహిళలు చట్టసభల్లోకి వెళ్లి అన్ని సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఓబీసీ మహిళా బిల్లును ప్రవేశపెట్టే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు 33శాతం రిజర్వేషన్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాను ప్రకటించాలి

సూర్యాపేట,సెప్టెంబర్21(ప్రభాతవార్త;

మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదించడం హర్షణీయమని డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా 2024 ఎన్నికల్లోనే బిల్లును అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లై డిమాండ్ చేశారు.గురువారం స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మహిళలతో కలిసి ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ ప్రవేశపెట్టారని అందులో బిసి, ఎస్సీ, ఎస్టీ కోటాను ప్రకటించాలని కోరగా వాయిదా వేసినట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ స్టంటుగా మెజార్టీ సభ్యులతో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందని అన్నారు. బిల్లు ఆమోదించగానే సరిపోదని అందులో బిసి, ఎస్సీ, ఎస్టీ కోటాను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీ కోటాను ప్రకటించకుండా మహిళలకు 33శాతం రిజర్వేషన్ను అమలు చేస్తే తిరిగి అగ్రవర్ణాలకు అధికారం దక్కుతుందన్నారు.ఈ బిల్లును ఇప్పటికిప్పుడే అమల్లోకి తీసుకురావాలని అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ కోట ఉండాలని అన్ని పార్టీల వారు కోరుకుంటున్నారని అన్నారు. బిసి జనగణన



చేసి 33 శాతం మహిళ రిజర్వేషన్ లో మహిళా కోటాను వెంటనే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకట్, బీసీ సంఘాల నాయకులు బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, బయ్య మల్లికార్జున్, నాయకురాలు అనపర్తి పద్మ, సారగండ్ల వెంకటమ్మ, కోడూరి నిర్మల, కాసా అనసూయ, వల్లమల్ల సైదమ్మ, కొమర్రాజు నాగమ్మ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా


అనంతగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని టీడబ్ల్యూజెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ అన్నారు. అనంతగిరి మండలానికి చెందిన జర్నలిస్టు కొత్తపల్లి ఉపందర్‌కి ఆరోగ్య రీత్యా సర్జరీ కావడంతో బుధవారం గ్రామంలో వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా ఉండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ తంగెళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ కోలిచలం శ్రీను, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అద్యక్షులు పడిశాల రఘు, అనంతగిరి టీడబ్ల్యూజె 143 యూనియన్ మండల అద్యక్షులు నకిరికంటి నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం

ఆలేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:



కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం ఆలేరు మున్సిపల్ పరిధిలో స్థానిక సిల్క్ నగర్ ఆచార్య కొండాల లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు బాపూజీ ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నర్సింహులు, కౌన్సిలర్ బేతి రాములు, డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మురళి, ఆడెపు బాలస్వామి, ఎండీ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.




## ఇండిగ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు పొందిన సూర్యాపేట మున్సిపాలిటీ

సూర్యాపేట,సెప్టెంబర్21(ప్రభాతవార్త;

స్థిరమైనపద్ధతిలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిర్వహణను ప్రోత్సహించడము మరియు దానిని టైల్స్ మరియు ఇటుకలు గా మార్చడం లో సూర్యాపేట మున్సిపాలిటీ చూపిన అంకిత భావం గొప్ప విజయం అని తెలుపుతూ ఇండిన్ గ్లోబల్ గవర్నెన్సి వారు ఇండి గ్లోబల్ ఏక్సిలేన్స్ అవార్డు ఇవ్వడం జరిగింది అని మున్సిపల్ కమీషనర్ పి.రామానుజుల రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 22 ఆన్ లైన్ విధానంలో అవార్డు ప్రధానము చేయుట జరుగునన్నారు.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సూర్యాపేట,సెప్టెంబర్21(ప్రభాతవార్త;పట్టణ



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణతొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కౌన్సిలర్ తాహెర్ పాషా, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణలు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 40 వ వార్డు సన్ సిటీ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద దాత తాటిశెట్టి హనుమంతు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.దాతల సహకారంతో సుమారు 1000మంది భక్తులకు అన్నదానం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నజీమ్,రామకృష్ణ, రాహుల్,గుంటి సాయి,రాము, శివ,శ్రీకాంత్,ఎవన్,సాయి, మహేష్,జాఫర్,మహేందర్ తదితరులు ఉన్నారు.

## వ్యాక్సిన్, ఇంమ్యునైజేషన్ ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ఆలేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

వ్యాక్సిన్, ఇంమ్యునైజేషన్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ మధుసుదన్‌రెడ్డి అన్నారు. గురువారం స్తానిక టీఎన్‌జీ భవన్‌లో ఆక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు టీకాలు వేయించడంలో ఎక్కడా డ్రాఫౌట్స్ లేకుండా తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి ఇర్ఫాన్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల కుటుంబాలు ఉన్నచోట సంచార జాతుల కుటుంబాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ఉద్యమకారులు, ఎండీ కుర్షిద్ పాషా, డీహెచ్ఎన్ పెద్దలక్ష్మీ, ఆక్షన్ ఎయిడ్ ప్రతినిదులు మాదవి, చంద్రకళ, ప్రేమలత, మాదవి, కవిత, స్వప్న, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లులో రిజర్వేషన్‌లు పాటించాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మహిళా బిల్లును ఆమోదం తెలపాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అందులో రిజర్వేషన్‌లు పాటించకుండా అమలు చెయ్యాలనుకోడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుందని, ఏదో తూ .. తూ .. మంత్రింగా మోడీ చెయ్యి దులుపుకోవాలని చూస్తున్నారని, దీనిని కేవలం బీజేపీ రాజకీయంగానే వాడుకుంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్‌కుమార్ ఆరోపించారు. గురువారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. దేశ జనాభాలో 80 శాతం అన్ని కులాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు రిజర్వేషన్‌లు అమలు చేయకుండా బిల్లు పాస్ చేస్తే చూస్తూ ఊరుకోవడానికి బహుజన కులాలు సిద్ధంగా లేవని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే ఉన్న నియోజకవర్గాలలో మహిళా రిజర్వేషన్‌లను అమలు చేస్తాననడం ఓబీసీలకు అసలుకే రిజర్వేషన్‌లు లేవంటం మోడీ చేతకాని ప్రభుత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు మహిళా బిల్లులో ప్రత్యే రిజర్వేషన్‌లు ఇవ్వాలని, పార్లమెంట్‌లో ఒక బిజేపీ బ్రాహ్మణా మహిళా ఎంపీ మాట్లాడుతూ .. మహిళా బిల్లులో రిజర్వేషన్‌లు ఏంటి అనడం హాస్యాస్పదమని, అంటే మహిళలలో ఎస్సీ, ఎస్టీలు, బీసీలు ఉండరా, మళ్లీ అందులో కూడా అగ్రకుల వారే రాజ్యమేలాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు.



## అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పగిల్లా లింగరెడ్డి అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న 11వ రోజు సమ్మె సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కానిసవేతనం అంగన్వాడీ ఉద్యోగులకు నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రతా కల్పించాలని రిటైర్డ్ బెనిఫిట్స్ కల్పించాలి వారు డిమాండ్ చేశారు. గ్రామంలో కరోనా సమయంలో కీలక పాత్ర పోషించిన అంగన్వాడీ ఉద్యోగులను సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని వారు అన్నారు. నిత్యం గ్రామాల్లో ఉంటున్న గర్భిణీ స్త్రీలకు చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో కీలకంగా పని చేస్తున్న అంగన్వాడీలను సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే



న్యాయమైన డిమాండ్లను, అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించాలి, అంగన్వాడీ ఉద్యోగులకు డిమాండ్లను పరిషన్కరించాలని వారి సమస్యలను పరిష్కారించే వరకు సీపీఎం పార్టీ మద్దతుగా ఉంటాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు రామచంద్రారెడ్డి, మధు సునీత, మంగ, రుక్మిణి, జంగమ్మ, పారిజాత శివరని, పావని, లాక్ష్మమ్మ, చంద్రమ్మ, సరస్వతి, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**రాజాపేట ప్రభాతవార్త:**

అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించి అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెను విరిమింపజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం సంపూర్ణమైన మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ పెన్షన్ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా



అంగన్వాడీ ఉద్యోగులు బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న, సిపిఎం నాయకులు కటికల రామచంద్రం, అంగన్వాడీ ఉద్యోగ సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, రజిత, పద్మ, మహేశ్వరి, దేవిక, భూలక్ష్మి, శోభారాని, భారతి, చంద్రకళ, సుజాత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై టీపీసీసీ అధికార ప్రతినిధి అయోధ్య రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై అయోధ్య రెడ్డి ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు అతడు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని 72 సర్వేలో మొత్తం ప్రభుత్వ భూమి 155 ఎకరాలు కలదు. అందులో 47 ఎకరాలు ప్రభుత్వం ఆధీనంలో కలదు. ఈ భూమిలో 108 ఎకరాల భూమిని ప్రజలకు అసైన్డ్ చేశారు. ఇట్టి భూమిని ఇండస్ట్రియల్ పార్కు కింద ప్రభుత్వం ప్రతిపాదనలు చేసి రైతులందరికీ నష్టపరిహారం అందజేసి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. 15 ఎకరాలు ప్రభుత్వ అధికారులు నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. ఇట్టి భూమిపై అయోధ్య రెడ్డి ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు, అతనిపై పరువు నష్టం దావా కేసు వేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో ముక్కు నేలకు రాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుశీల రవీందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మణ్ కొండ ముత్యాలు, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, పిఏసిఎస్ డైరెక్టర్లు చెక్కల మల్లేష్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాం సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, సోషల్ మీడియా నియోజకవర్గ ప్రతినిధి నల్ల శ్రీకాంత్, నాయకులు అన్నారం రాజు, గుండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా దళిత బంధు అందజేయాలి సీపీయం



**వలిగొండ, ప్రభాతవార్త :**

దళిత బంధు పథకంలో రాజకీయాలకు సంబంధం లేకుండా లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీయం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీయం సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. దళిత బంధు పథకంలో లబ్దిదారుల ఎంపిక విషయంలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తామని అనేక గ్రామాల్లో టీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధును నిరుపేదలైన దళితులకు ఇవ్వడానికి ప్రవేశపెట్టిందా .. లేక టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిందా .. దీనికి వలసలను ప్రోత్సహిస్తున్న టీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ పద్దతులు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సీపీయం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, సీపీయం వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహా, సీపీయం నాయకులు దయ్యాల సత్యరాములు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



## కొండా లక్ష్మణ్ బాపూజీకు ఘననివాళులు

**భువనగిరి, ప్రభాతవార్త :**



తెలంగాణ జాతిపిత గాంధేయవాది తెలంగాణ తొలి పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని బీసీ సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఐక్యవేదిక నాయకులు భువనగిరి శ్రీనివాస్ నేత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహాస్వామి, తెలంగాణ వాదులు ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బెల్లి చంద్రశేఖర్, బాల నర్సయ్య, జోగు ఆంజనేయులు, గద్దె నరసింహా, ఒడిచర్ల కృష్ణయాదవ్, చిక్క వెంకటేశ్వర్లు, నరాల జంగయ్యయాదవ్, అనుముల వెంకటరమణ నేత, ముక్క జాగృత్, రాసాల భాగ్యరాజ్, శివ, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలి

**భువనగిరి ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కార్యకర్తలు ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ నల్ల చంద్రస్వామి మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద పైసా భారం పడదని, ఆర్థిక భారం అసలే ఉండదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. బీజేపీ 30 ఏళ్లుగా ఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నాం గానీ, గొంతమ్మ కోరికలేమి కాదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అందరూ ఉన్నప్పటికీ కేవలం బిజెజి చిత్తశుద్ధి చూపకపోవడం వల్లే ఆల్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలను మోసం చేస్తే వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి దుబ్బ రామకృష్ణ, సీనియర్ నాయకులు సందేల శ్రీనివాసన, యకరి నర్సింగరావు, సుంచు ప్రేమ, సోమరపు శంకర్, రుద్రేల్లి బలస్వామి, గుండె శ్రీనివాస్, మాదిగ నరేష్, లక్ష్మణ్, సిద్ధు, మధు, నవీన్, మనోజ్, కిరణ్, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాల్‌శెట్టి మృతి

**వలిగొండ, ప్రభాతవార్త :**

బుధవారం రాత్రి 7.30 గంటల సమయంలో సైకిల్‌ను పట్టుకుని నడుచుకుంటూ వెళుతున్న మునుకుంట్ల బాల్‌శెట్టి (50)ను వలిగొండ నుండి ఎదుల్లగూడెం వైపు వెళుతుండగా మార్గమధ్యలో నాతాళ్లగూడు – మాందాపురం గ్రామమూల మలుపుకు రాగానే వలిగొండ పట్టణానికి చెందిన సామనబోయిన బలరాం అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి డీ కొట్టడంతో బాల్‌శెట్టికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 10 గంటలకు మృతి చెందాడు. గురువారం మృతుని కుమారుడు మునుకుంట్ల మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

# గ్రంధాలయాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

గ్రంధాలయాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు సూర్యపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారంనేరేడుచర్ల శాఖ గ్రంథాలయమును సందర్శించి తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిల సహకారంతో నేరేడుచర్లలో నూతన భవనానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వివిధ ఉద్యోగాలకు సిద్ధం అయ్యే నిరుద్యోగులకు అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల దినపత్రికలు అందుబాటులో ఉన్నాయని పాఠకులందరు వినియోగించుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్ కండేయ, ప్రధాన కార్యదర్శి కొణతం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గసభ్యులు బోరెడ్డి శ్వేత, కాలం నాగయ్య, బానోతు గోపి, సిబ్బంది పిట్ట హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా గణపతి హోమములు, అభిషేకములు

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



స్థానిక శ్రీవాసవి భవన్ ఆవరణలో గురువారం గణపతి నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా హోమములు, అభిషేకములు అత్యంత వైభవంగాజరిగాయి. కల్వల రామారావు అరుణ, దాసా సతీష్ పద్మ, పసుపర్తి నరేష్ పావని, కొప్పురావూరి చం ద్రయ్య దంపతులు పీటలపై ఆసీనులు కాగా శ్రీవాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, హారతులు, శ్రీసాయినాధునికి అష్టోత్తర శతనామార్చనలు, అన్నప్రసాద వితరణ, విశేష పూజలు ఘనంగా జరిగాయి. సుదర్శనం ప్రసాదాచార్యులుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*నాగారం 21 ప్రభాతవార్త*



నాగారం మండలం పరిధిలోని వివిధ గ్రామాల నుండి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోగా అర్హులైన వారిని ఎంపిక చేసి గురువారం మండల పరిధిలోని నాగారం బంగ్లా ఇన్స్పెక్షన్ బంగ్లాలో తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో మంజూరైన 217 గృహలక్ష్మి పట్టాలను లబ్దిదారులకు అందేశారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్‌కుమార్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ శోభరాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి మణిమాల, వైస్ చైర్మెన్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, సర్పంచ్ కుంభం కరుణాకర్, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, శోభన్, వీరేందర్, భావని, శ్రీలత, శ్రీనివాస్, అంబేద్కర్, సతీష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*




ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తరాలకు ఉజ్వల భవిష్యత్ అందించడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, రమేష్, లయన్స్‌క్లబ్ సభ్యులు జిలకర రామస్వామి, కట్ట శ్రీనివాసరెడ్డి, కర్రిసూర్యనారాయణరెడ్డి, విశ్వనాధం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని స్వాగత్ టాకీస్ పాలకేంద్రం వద్ద నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఎస్ఐ పరమేష్, రైతు సమన్వయ సమితి మండల కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కొణతం చిన వెంకటరెడ్డిలు ప్రారంభించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో అన్నదాన కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి,నేరేడుచర్ల గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్ కండేయ, బిజెపి పట్టణ అధ్యక్షుడు సంకలవ ద్దిసత్యనారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ సరికొప్పుల , సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతలూరు పెద సైదులు,మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, వీరమల్ల సత్యనారాయణ,తడకమల్ల పరమేశం, పొన్నం రవికుమార్,అల్లు నాగభూషణం, గొల్ల సుధాకర్, రాచకొండ రామ్మోహన్‌రావు, వీరవల్లి శ్రీలత, చిత్తలూరి సత్యనారాయణ, నిమ్మగడ్డ సుబ్బారావు, చిలకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*నాగారం 21 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు చెన్నై పట్టణంలోని కాంగ్రెస్ కమిటీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా చెన్నై కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తెపురం పుల్లయ్య, మామిడి సాయిలు ఇరువురు కలిసి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ 9 సంవత్సరాల కెసిఆర్ పాలనలో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక మల్లయ్య, పత్తెపురం నర్సయ్య, మామిడి శ్రీనివాస్, నరాల అశోక్, మల్లెపాక సతీష్, బుర్ర సోమనాధం, బొక్క లక్ష్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి, అత్యవసర సమయంలో 14416 నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు సలహాలు తీసుకోవాలని, ఈ ఉచిత టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. మానసిక రోగులకు అందించే ఉచిత మందులు వారి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు రవి, ఆరోగ్య కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. తనిఖీ చేశారు.



## మండప నిర్వాహకులు నియమాలు పాటించాలి

*అడ్డగూడూరు 21 ప్రభాతవార్త*



గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు పలు నిబంధనలు పాటించాలని ఎస్ఐ నాగరాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు కమిటీ సభ్యులు ఎప్పుడు మండపం వద్ద కాపలాగా ఉంటూ లడ్డు, హుండీ మొదలైన విలువైన సామాగ్రిని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. దీపారాధనలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, శబ్ద కాలుష్యం అరికట్టేందుకు బాక్స్ టైపు స్పీకర్లను తక్కువ శబ్దంతో ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగిస్తూ అపరిచిత వ్యక్తుల కదలికను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో టపాకాయలు ఇతర మందుగుండు సామాగ్రి కాల్చరాదని అన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నవీన్

*అడ్డగూడూరు 21 ప్రభాతవార్త*

జాతీయ మానవ హక్కుల, సామాజిక న్యాయ సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చౌల్లరామారం గ్రామా నికి చెందిన తోట నవీన్‌కుమార్‌ను నియమిస్తూ గురువారం రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ జక్కిరెడ్డి మాధవ్ హైదరాబాదులో నియామక పత్రం అందజేశారు. ఈ పదవిలో సంవత్సరం పాటు కొనసాగుతారని ఆయన తెలిపారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజి వర్ధంతి

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని గురువారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార కండేయ, జిల్లా ఉపాధ్యక్షులు ముశం నర్సింహ, చెరుకుపల్లి నర్సింహ, మండల అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి ఎర్రమాద యాదగిరి, రాష్ట్ర మహిళ నాయకురాలు నక్క రమాదేవి, సంఘం నాయకులు బాలెన సైదులు, కొంగరి శ్రీను, నక్క శ్రీను, నక్క గిరి, యరమాదశేఖర్, యుగేందర్, ఉపేందర్, సత్యనారాయణ, నాగరాజు, సోమశేఖర్, చిట్టిపోలు శ్రీను, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు

## పేద మహిళలకు వరం గృహలక్ష్మి పథకం, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

*నూతనకల్ 21 ప్రభాతవార్త*

నిరుపేద మహిళలకు వరం గృహలక్ష్మి పథకం అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేద మహిళలకు కూడా న్యాయం చేయాలనే సదుద్దేశంతో ఇంటి జాగా కలిగిన మహిళలకు గృహ నిర్మాణానికి మూడు లక్షల రూపాయలను గృహలక్ష్మి పథకం కింద అందజేసే ఏర్పాటు చేశారన్నారు. దరఖాస్తు చేసుకున్న జాగా కలిగిన ప్రతి మహిళకు గృహలక్ష్మి పథకం అందుతుందని ఈ పని విడతల వారిగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ఆర్డిఓ వీరబ్రహ్మాచారి, పిడి కిరణ్‌కుమార్, ఎంపిడిఓ ఇందిరా, డిటి శ్రీధర్



నాయక్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ కనకటి పళ్ల వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మూడి లింగారెడ్డి, కనకటి సునీత, మండల ప్రధాన కార్యదర్శి సాయిల్‌గౌడ్, స్థానిక ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు తిరుమలరావు, లింగయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహలక్ష్మి పథకం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు రిలే నిరహార దీక్షలు

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రెండవ రోజు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించి 29 సంవత్సరాల వర్గీకరణ పోరాటానికి ముగింపు ఇవ్వాలని




డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల కమిటీ నాయకులు కందుకూరి శ్రీనివాస్, కందుకూరి చంద్రయ్య, సోమయ్య, భిక్షం, మహేష్, సాయి, అనుదీప్, వెంకట్, నరేష్, రాజు, నాగన్న, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి ఉప్పలయ్య, కొమ్ము పెద్ద ఎల్లయ్య, పాల్వాయి భిక్షం, మైసయ్య, ఎల్లయ్య, నాగయ్య, శ్రీను, అంజయ్య, రామలింగం, నరేష్, లక్ష్మణ్, దయాకర్, సైదులు, ప్రకాష్, శ్రీకాంత్ వారితో పాటు పలువురు నాయకులు మరియు తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన గొలుసుల వెంకన్న, యాదగిరి, నర్సయ్య, గొలుసుల బుచ్చయ్య వారి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గురువారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాకమ్మ మృతదేహానికి పలువురి నివాళి

*అడ్డగూడూరు 21 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం స్టేజీ సమీపంలో తొర్రూర్ వలిగొండ రహదారిపై బుధవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడి ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనలో మృతి చెందిన చుక్క యాకమ్మ పార్థివదేహానికి గురువారం ఆమె స్వగ్రామం చిన్నపడిశాలలో పలువురు రాజకీయ నేతలు, గ్రామస్తులు నివాళులర్పించారు. వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న, అడ్డగూడూరు మండల ఎంపిపి దర్శనాల అంజయ్య, కాంగ్రెస్ నాయకులు మందుల సామేలు, ఇటికాల చిరంజీవి తదితరులు యాకమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ జిల్లా



నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ మృతురాలి కుటుంబానికి రూ.5 వేలు, ప్రమాదంలో గాయపడిన మరో మహిళకు రూ.3 వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రమాదంలో మరణించిన చుక్క యాకమ్మ, కొండ రాములు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వారి వెంట అంబటి భాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, చుక్క శ్రీనివాస్, పురుగుల మల్లేష్, అనంతుల దేవాంజి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బిజెపిలో చేరిక

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని గుండె పురి, సిద్ది సముద్రం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో కడియం రామచంద్రయ్య



సమక్షంలో సుమారు 100 మంది చేరారు. వారిని రామచంద్రయ్య బిజెపి కండువా కప్పి స్వాగతం పలికారు. పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతున్న కారణంగా బిజెపి పట్ల ఆకర్షితులై నేడు బిజెపిలో చేరుతున్నామని తెలిపారు. అన్నారు. చేరిన వారిలో ధారవత్ సోమన్న, అనిల్, శ్రీనివాస్, కృష్ణ, రాజేష్, అనిల్, రాజు, లింగయ్య, లింగరాజు, ఉప్పలయ్య, సోమన్న, అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంగారాజు, మల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చివేత

*ఆలేరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

ఆలేరు దుర్గమ్మ గుడి నుండి కొలనుపాక, సిద్దిపేట వెళ్లే మార్గంలో నందు రైల్వే ట్రాక్ కింద ఉన్న బీటీ రోడ్డును ఇటీవల భారీ వర్షాలు కురవడంతో భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బంది పడుతుండడంతో ఈ విషయం తెలుసుకుని గురువారం రోజున ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య జేసీబీ, డోజర్ సహాయంతో రోడ్డు మరమ్మతులను చేపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, జూకంటి ఉప్పలయ్య, నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ బాసాని ప్రశాంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల చేనేత సంఘం సయన్వయకర్త వంగరి బ్రహ్మం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో రకాల పోరాటాలు చేసి ఆ తర్వాత దేశ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర వహించి ఎన్నో సంఘాలు రూపొందించి అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి నడుము కట్టిన మొట్టమొదటి నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. వారు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుస్సా రామ్మూర్తి, కృష్ణమూర్తి, సోమకృష్ణ, రవి, అంబదాస్, కోటయ్య, శంకరయ్య, జయరాములు, మల్లయ్య, సిద్దిరాములు, కోట రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కిషోర్ రాక

*తుంగతుర్తి 21 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ భీమ్‌సింగ్ తెలిపారు. గురువారం మండల కేద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.



మండలంలోని వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*



ఫాస్టర్స్ ఫెలోషిప్ తిరుమలగిరి మండల కమిటీని తుంగతుర్తి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు విపి డానియల్, కార్యదర్శి మండల బాబురావు సమక్షంలో మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.జయరాజ్, గౌరవ అధ్యక్షులుగా ప్రభుకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాకబ్, ఉపాధ్యక్షులుగా లాజరస్, సామేలు, ప్రధాన కార్యదర్శిగా థామస్, సహాయ కార్యదర్శిగా ప్రేమ్‌సాగర్, కోశాధికారిగా అబ్రహం, కమిటీ సభ్యులుగా జాన్‌పాల్ రవి, రాజు, సోలమన్‌రాజు, లాజరస్, బాబులను ఎన్నుకున్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే కూలీలుగా మిగిలిపోవాల్సిందే

**- పెద్దపల్లి ఇంచార్జీ దాసరి ఉష**

ఓదెల, ప్రభాత వార్త:



బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే కూలీలుగా మిగిలిపోవాల్సిందేనని పెద్దపల్లి ఇంచార్జీ దాసరి ఉష తెలిపారు. ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి, లంబాడి తండా, నాంసానిపల్లి గ్రామాలలో 42వ రోజు మన ఊరు – మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష హాజరై ఇంటింటికి ప్రచారం నిర్వహించి అబ్బిడిపల్లి గ్రామంలో బిఎస్పి జెండా ఆవిష్కరించారు. నాంసానిపల్లి గ్రామంలో ఉష ఇంటింటికి కార్యక్రమాన్ని చేపడుతుండగా వారికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పాలనలో అబ్బిడిపల్లి గ్రామం పథకాలను నోచుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి గత తొమ్మిది సంవత్సరాల కింద అబ్బిడిపల్లి నుండి కొమిర, పందిల్ల, మల్లిఖార్జునస్వామి ఆలయం వరకు రోడ్ల నిర్మాణం చేస్తా ఇచ్చిన హామీలు, హామీలు గానే మిగిలిపోయాయన్నారు. అబ్బిడిపల్లి గ్రామ ప్రైమరీ పాఠశాలను గ్రామపంచాయతీగా మార్చిన ఘనత మన ఎమ్మెల్యే దేనని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా మళ్ళీ ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే తిరిగి మనం కూలీలుగా మిగిలిపో వాల్సిందేనని అన్నారు. అబ్బిడిపల్లి గ్రామంలో కనీసం స్ట్రీట్ లైట్లు లేవని, ఎంతో మంది పెన్షన్లకు అర్హులైన వారికి పెన్షన్ అందడం లేదన్నారు. లంబాడితండా గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారు కలలు కన్నా బహుజన రాజ్యాన్ని బహుజన్ సమాజ్ పార్టీతో సహకారం చేస్తాం అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజనుల రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆరు లక్షల మందికి కుటీర పరిశ్రమతో మహిళలు తల ఎత్తుకునేలా చేసిన ఘనత బహుజనులదేనని, రాష్ట్రంలో బహుజనుల రాజ్యం రావడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, మహిళా అంటే ఒక శక్తి అని చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ అమలు అయ్యిందని, దీనిని మహిళలు సాధించుకున్న ఘనతేనని, ఒక మహిళ గా మీ ముందుకు వచ్చిన నన్ను మీరు అందరూ ఆదరించి నన్ను గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి ఎండి. రియాజ్, ఓదెల మండల మహిళ కో కన్వీనర్ మేకల శోభ, ఓదెల మండల బిఎస్పి నాయకులు కళ్యాణం మహేష్, రాచర్ల నవీన్, బంధ నిఖిల్, సాతూరి రాజేశం, బీరం రవి, మటూరి రవి, బోయ సది, రామిళ్ళ అభి, స్థానికులు జిక్కిరి సంపత్, మాజీ వార్డు మెంబర్ మల్లవేని మల్లేష్, ముదిరాజ్ సంఘం డైరెక్టర్ మల్లవేని క్రాంతి కుమార్, యువకులు మల్లవేని సరోజన, భాగ్య, జింకిరి కోమల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్‌షాప్‌లలో దొంగతనాలను ఛేదించిన పోలీసులు

**- దుకాణాదారులు సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**..హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి**

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండలంలో ఈనెల 13న మారుతీ వైన్స్, సిరి వైన్స్‌లలో దొంగతనాలకు పాల్పడ్డ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను గురువారం పట్టుకున్నట్లు హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు చేసిన దొంగతనాలను వివరించారు. వీరు ఈనెల 8న జమ్మికుంట మండలంలోని నాగంపేట వైన్స్‌లో గొడ్డలి సహాయంతో వెనుక నుండి డోర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్‌లోఉన్న డబ్బులను దొంగిలించడమే కాకుండా, మందు బాటిల్స్‌లను కూడా ఎత్తుకెళ్లారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 13న జమ్మికుంట మండలంలోని సిరి వైన్స్‌లో కూడా దొంగతనం చేసి మందు బాటిళ్ళను, నగదును దొంగిలించారని, అలాగే ఇల్లందకుంట మండలంలో సుమారు రాత్రి 12 గంటల సమయంలో మారుతీ వైన్స్‌లో దొంగతనానికి పాల్పడి రూ.55,000లను, ఉదయం 3.30 ప్రాంతంలో సాయి వైన్స్‌లో రూ.26000 దొంగతనం చేశారన్నారు. ఈ నాలుగు వైన్స్‌లలో కొద్ది తేడాతో దొంగతనాలు జరగడంతో జిల్లా సీపి సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్‌కుమార్‌లు కేసును ఛాలెంజ్ తీసుకొని సీసీ కెమెరాల ద్వారా దర్యాప్తు చేసి గురువారం ఈ నాలుగు వైన్స్‌లలో దొంగతనాలకు పాల్పడ్డ అంతర్‌జిల్లా దొంగల ముఠాను సభ్యులను అరెస్ట్ చేశామని తెలిపారు. వీరిలో భూపాల్ జిల్లా టేకుమట్ల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బండారి అరవింద్, ఓసాయిలు ఇద్దరూ కూడా అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులని, చెడు వ్యసనాలకు బానిసై జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసేవారన్నారు. వీరు బైక్‌పై వచ్చి వెంట తెచ్చుకున్న గొడ్డలి సాయంతో దొంగతనాలు చేసేవారన్నారు. అనంతరం వీరి



నుండి దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ బైక్‌ను, దొంగిలించిన రూ.93,000 నగదును, 4 ఫుల్ బాటిల్స్‌లను స్వాధీనం చేసినట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎంతో నైపుణ్యతను ప్రదర్శించి ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ఛేదించిన రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్‌లతో పాటు వీరికి సహకరించిన వీణవంక హెడ్ కానిస్టేబుల్ విష్ణు, అశోక్ హెడ్ కానిస్టేబుల్‌ను, రమేష్ హోంగార్డ్‌ను, భాషా, అనిల్ పీసీలను సీపి సుబ్బారాయుడు అభినందించారని, వీరికి రివార్డ్‌లను కూడా ఇస్తామని దాదాపు మొత్తం ప్రాపర్టీని రికవరీ చేశామని ఏసీపి జీవన్ రెడ్డి తెలిపారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



నారీశక్తి వందన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో బిజెపి పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈమేరకు మండలాధ్యక్షుడు మాట్లాడుతూ అనేక సం.ల నుండి మహిళ రిజర్వేషన్ గురించి ప్రయత్నాలు జరిగినప్పటికి అది కార్యరూపం దాల్చలేదని ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే భావించాయని కానీ మోడీ ప్రభుత్వంకు మహిళలపై ఉన్న చిత్తశుద్దితో మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం శుభ పరిణామంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోగ వందన గంగాధర్, డబ్బా రమేష్, దువ్వ శ్రీనివాస్, సురేష్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుర్ర శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బుర్ర శ్రీనివాస్‌ను మండల బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య ప్రకటించినట్లు తెలిపారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ నియామకపు పత్రాన్ని గురువారం రోజున అందజేశారు. గీకురు రవీందర్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీల హక్కుల సాధన కోసం, బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో నియామకానికి, ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపాడు. మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాయకులు భాస్కర్, తిరుపతి, దశరథం, అంజయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

## కాకతీయ కాలువలో న్యాయవాది గల్లంతు.

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

దిగువ మానేరు జలాశయం కాకతీయకాలువలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ చెందిన న్యాయవాది వేణుగోపాల్ రావు(43)గల్లంతయ్యాడని ఎల్ యం డి పోలీసులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళారని కుటుంబ సభ్యులు తెలిపారు.అతని కోసం గాలించగా గురువారం కాకతీయ కెనాల్ వద్ద ద్విచక్రవాహనం కనిపించింది.దీంతో కాలువలో గల్లంతయి ఉంటాడని గాలింపు చేపట్టారు.కెనాల్‌లో నీటి ప్రవాహం ఎక్కుగా ఉండడంతో గాలింపుకు అంతరాయం కలుగుతుంది.ఎస్డా రెస్క్యూ సిబ్బంది నీటిని నిలుపు చేసి గాలిస్తున్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

గంభీరావుపేట ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్లి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నాగంపేట గ్రామానికి చెందిన బొంది రాజయ్య (58) గురువారం తెల్లవారుజామున సింగసముద్రంలోకి చేపలు పట్టడానికి వెళ్లాడు ప్రమాదవశాత్తు సింగసముద్రంలో గల్లంతయ్యాడు. సింగసముద్రంలో గజ ఈతగాళ్లతో తీవ్రస్థాయిలో గాలించగా సాయంత్రం రాజయ్య మృత దేహం లభించింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పంచామ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో మహిళకు తీవ్రగాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

కారు అదుపుతప్పి సుందరగిరి గ్రామ శివారులో బోల్తా పడిన ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం రోజున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి హుస్నాబాద్‌కు వెళ్తున్న టీఎస్ 02 ఈయూ 5396 నెంబర్ గల కారు సుందరగిరి గ్రామ పెద్దమ్మతల్లి ఆలయ సమీప దూరంలో అదుపుతప్పి బోల్తా పడి రోడ్డు కిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న కె రాజ్యలక్ష్మి అను మహిళ తీవ్రంగా గాయపడ్డారు. రాజ్యలక్ష్మి హుస్నాబాద్ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ పనిచేస్తున్నట్లు, 108 అంబులెన్స్ సహాయంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించినట్లు 108 వాహన సిబ్బంది, పైలెట్ ముక్కెర సదానందం, ఎమర్జెన్సీ టెక్నీషియన్ నూనె నగేష్‌లు తెలిపారు.

## నిమజ్జనం సమయంలో డిజెలు నిషేదం

**- పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్**

ఓదెల, ప్రభాత వార్త:



వినాయక నిమజ్జనం సమయంలో డిజె లు నిషేదమని పోత్కపల్లి ఎస్. ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. గురువారం రామ గుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు సంబం ధించిన వివిధ గ్రామాల్లో గల డిజే ఆపరే టర్లను పిలిపించి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. అంతేకాకుండా వినాయక చవితి నిమజ్జనానికి ఎవరు కూడా డిజే బాక్స్‌లను పెట్టకూడదని ఎస్ఐ తెలిపారు. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కి కొవ్వొత్తులతో ఘన నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలితరం ఉద్యమనాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది అని, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారన్నారు. సామ రాజేందర్, పల్లపు కొమురయ్య, అమ్ముల శంకర్, జిగురు రాజేందర్, మామిడిశెట్టి శంకరయ్య, సిరిశాటి సారయ్య, పెండం చెరాలు, పిట్టల రవి, బావు కుమార్, కర్క మోహన్ రెడ్డి, చిలుక రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# రైతులందరికీ పంట రుణాలు అందించాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి రుణమాఫీ పొందిన రైతులందరికీ పంట రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో బ్యాంకు కంట్రోలింగ్ అధికారులు, మేనేజర్లు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకర్లందరూ రైతుల ఖాతాలను వెంటనే రెన్యూవల్ చేసి పంట రుణాలను మంజూరు చేయాలని కోరారు. కంట్రోలింగ్ అధికారులు కూడా తమ బ్రాంచ్‌లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు అందరూ కూడా బ్యాంకర్లన సమన్వయం చేసుకొని రైతులకు పంట రుణాలు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను బ్యాంకులు పాటించి రైతుల బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు. రుణమంజూరు ప్రక్రియ వేగవంతం జరిగేందుకు మండలాల వారీగా అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సమిక్షిస్తాం అని ఆయన తెలిపారు. ఈనెల 29వ తేది వరకు ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో ఎరువుల స్టాకు,సరఫరా పంపిణీపై చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్‌కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చికుక్కల దాడిలో పది మందికి తీవ్ర గాయాలు



నూతనకల్ 21 (ప్రభాతవార్త) : పిచ్చి కుక్కలు దాడి చేయడంతో 10 మందికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిత్తలూరి సుభద్ర, పులి ఎల్లమ్మ, గడ్డి ఎరుపుల ఉప్పమ్మ, మెంటబోయిన సోమయ్య, చిప్పలపల్లి కౌసల్య, గడ్డం వజ్రమ్మ, అన్నపురెడ్డి ముత్తమ్మలతో పాటు మరో ఐదుగురిని కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో చికిత్స నిమిత్తం బాధితులను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కాగా తీవ్ర గాయాలైన బాధితులను మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. గ్రామంలో పిచ్చి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అధికారులు చొరవ తీసుకొని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ, 21సెప్టెంబర్, (ప్రభాతవార్త : నియోజకవర్గంలో నిరంతరాయంగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఈఎన్‌సి ,ఆర్‌డబ్ల్యుఎస్ ,మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి , ఆవాసానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అధికారులకు సూచించారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం జరుగుతుందని ,ఈ పథకం దేశానికే ఆదర్శం అన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి, సిఈలు చెన్నరెడ్డినడ, లలిత, ఎస్‌సిలు సురేష్, కృష్ణయ్య, ఈఈలు ధనుంజరెడినడ, ముజిబొద్దీన్, ఎంపిపిలు మాదవరం సునీతజనార్ధన్‌రావు, వంగాల వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, రాజినేని వెంకటేశ్వర్‌రావు, ముత్యాల సర్వయ్య,వెలుగూరి వల్లపురెడ్డి, రమావత్ దస్రునాయక్, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడినడ, అంజిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ,మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న
# రేషన్ బియ్యం పట్టివేత



సూర్యాపేట, సెప్టెంబర్21 (ప్రభాతవార్త : అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్సై వై సైదులు తెలిపారు. వివరాల్లోకి వెళితే. సూర్యాపేట పట్టణంలోని జనగాం ఎక్స్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం ఆరు గంటలకు వాహనాలను తనిఖీ చేస్తుండగా పోల్కొనిగుంట తండా గ్రామానికి చెందిన రత్నావత్ గోపాల్ తమ్ముడు గణేష్ అనే ఇద్దరు కలిసి సోమవారం 280 బస్తాల14 టన్నుల రేషన్ బియ్యాన్ని డిసియం వాహనంలో తరలిస్తుండగా సూర్యాపేట పోలీసులు పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ డ్రైవర్ పాల్వావత్ కిషన్ సహాయంతో హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో రైస్ మిల్లు వారికి అమ్ముతూ డబ్బులు సంపాదిస్తూ లబ్ధిదారులను మోసగిస్తున్నారని అన్నారు. గురువారం రేషన్ బియ్యం స్వాధీన పరుచుకొని గోపాల్, కిషన్ లను జైలుకు తరలించారు. ఎవరైనా వ్యక్తులు భవిష్యత్తులో ఇలాంటి రేషన్ బియ్యం దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు, రైతులు ఆందోళన చెందవద్దు

జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు



మునగాల, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త : ప్రస్తుత వానకాల సీజన్‌లో వివిధ పంటలు సాగుచేసిన పంటలకు సరిపడా యూరియా ప్రైవేట్ డీలర్ల వద్ద, సొసైటీ దగ్గర అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కనకదుర్గ ట్రేడర్స్ ఫెర్టిలైజర్ షాపులో రికార్డులను ఈ పాస్ మిషన్ పని తీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతాంగానికి యూరియా సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. ఈ సీజన్‌లో రైతులకు కావలసిన యూరియా జిల్లా వ్యాప్తంగా 564 మెట్రిక్ టన్నులు మండల వ్యాప్తంగా 38.59 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. ఈపాస్ మిషన్లలో ఏ నిలువలు చూపెడుతాయో డీలర్లు అట్టి నిలవలను ఫిజకల్‌గా చూపించాలని అన్నారు.

# నరసర్లపల్లి ఘటనపై రోడ్డు సేఫ్టీవింగ్ అధికారుల ఆరా...!

### ఘటనాస్థలాన్ని సందర్శించిన టిఎస్ రోడ్డు సేఫ్టీవింగ్ ఎస్పీ రాఘవేందర్‌రెడ్డి

### ప్రమాద కారణాలపై నిశిత పరిశీలన



చింతపల్లి, 21సెప్టెంబర్,(ప్రభాతవార్త : చింతపల్లి మండలం నరసర్లపల్లి గ్రామ సమీపంలో బుధవారం జరిగి ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.దీంతో టిఎస్ రోడ్డు సేఫ్టీవింగ్ ఎస్పీ రాఘవేందర్‌రెడ్డి నేతృత్వంలో గురువారం అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.ఘటన జరిగిన తీరును,అందుకు గల కారణాలను నిశితంగా పరిశీలించారు. ప్రమాద వివరాలను దేవరకొండ డిఎస్పీ గిరిబాబును అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్ -నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి నల్లగొండజిల్లా పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌నుండి నాగార్జున సాగర్ వరకు 81 కిలోమీటర్లు విస్తరించి ఉన్నట్లు రాష్ట్ర రహదారిపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ,రహదారిపై ఉన్న మూలమలుపులను చూసుకుని జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు.ప్రమాదాల నివారణకు ఆర్‌అండ్‌బి ,పోలీస్ శాఖలు సమన్వయంతో బ్లాక్ స్పాట్స్ వద్ద థర్మోప్లాస్టిక్ పెయింట్స్ ,రేడియం స్టెడ్స్ ,వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ డిఎస్పీ వాహెద్,ఏఈ మెహమూద్, నాంపల్లి సర్కిల్ సిఐ నవీన్‌కుమార్,ఆర్‌అండ్‌బి డిఈ కాజన్‌గౌడ్,ఏడబ్ల్యూ ఈ షరీఫ్ ,చింతపల్లి ఎస్ఐ సతీష్‌రెడ్డి, తహసీల్దార్ షాంషొద్దీన్, ఆర్ఐ. యాదయ్య, ఎస్పీ జానకి రాములు,తదితరులు పాల్గొన్నారు.



# ఈటెలను మర్యాదపూర్వకంగా కలిసిన కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త : యాదగిరిగుట్ట బీజేపీ ఎలక్షన్ కమిటీ ఛైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను యాదగిరిగుట్టకు చెందిన నాయకులు కర్రె ప్రవీణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. షామీర్పేటలోని ఈటల నివాసంలో ఆయనను కలిసి యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాను గత 15 సంవత్సరాలుగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్‌లో చేస్తున్న సేవలను గుర్తించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గ టికెట్‌ను కేటాయించాలని కోరారు. తనకు టిక్కెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.